# ఐక్య ఉపాధ్యాయ

విద్యా విషయక మాసపత్రిక

సెప్టెంబర్ - 2015

సంపుటి- 41 సంచిక : 09



## సంపాదక వర్గం

కె.జోజయ్య, ప్రధాన సంపాదకులు
పి.బాబురెడ్డి
ఐ.వెంకటేశ్వరరావు
సిహెచ్.సుభాష్‌చంద్రబోస్
ఎన్.కుమార్ రాజా
టిఎస్ఎల్ఎన్ మల్లేశ్వరరావు
సిహెచ్.శ్రీహరి


## ఈ సంచికలో...


| | |
|---|---|
| జాతీయం అంతర్జాతీయం | -04 |
| డిటెన్షన్ విధానం వద్దు | -05 |
| మేథో భారత్ నిర్మాణానికి.... | -06 |
| అలహాబాద్ హైకోర్టు తీర్పు | -07 |
| ఔరంగజేబు తన ఉపాధ్యాయునికి... | -09 |
| సిపిఎస్ సమస్యలు - పరిష్కారాలు... | -11 |
| రాష్ట్ర మధ్యంతర కౌన్సిల్ | -14 |
| ముఖ్యమైన ప్రాతినిధ్యాలు | -15 |
| ఆగస్ట్ 20, 21తేదీలలో ... | -17 |
| రౌండ్‌టేబుల్స్, సదస్సులు... | -20 |
| ఎస్ఎస్‌సి ఫలితాల అభినందన... | -22 |
| ప్రశ్నోత్తరాలు | -23 |
| యుటియఫ్ ఆవిర్భావ దినోత్సవాలు | -24 |
| ఎస్‌టిఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవాలు | -30 |
| ప్రభుత్వ ఉత్తర్వులు | -31 |



| | | |
|---|---|---|
| దశాబ్దిచందా : | ₹ | 1250-00 |
| 5 సం॥ చందా : | ₹ | 650-00 |
| సం॥ చందా : | ₹ | 150-00 |
| విడిప్రతి : | ₹ | 15-00 |

SBI Online
A/c No. 30206957939



ఐక్య ఉపాధ్యాయ

యుటియఫ్ ఆఫీస్, పాలపర్తివారి వీధి,
గవర్నర్‌పేట, విజయవాడ-520002
Ph.No. : 0866-2573763
Website : www.aputf.org.
E-mail:ikyopadhyaya1975@gmail.com


# వికృత ప్రయత్నాలూ, ప్రయోగాలూ!

కాలానుగుణంగా సమాజం, సమాజానుగుణంగా విద్యా విధానాలు మారడం సహజం. ఆ మార్పులు శాస్త్రీయమైనవీ ప్రజానుకూలమైనవీ అయినప్పుడు స్వాగతించడం, సమర్థించడం ప్రగతిశీల శక్తుల నైజం.

ప్రస్తుత జాతీయ, రాష్ట్ర ప్రభుత్వాలు రోజుకో విధానాన్ని ప్రకటిస్తున్నాయి. పూటకో ప్రవచనాలు చేస్తున్నాయి. వీటిలో మొదటిది నాన్ డిటెన్షన్ పాలసీని తిరగదోడ్డం. పిల్లల్ని భయపెడితేనే అన్నం తింటారని, భయంతోనే పెద్దలతో మర్యాదగా వుంటారనీ, భయం వుంటేనే క్రమశిక్షణగా మెలుగుతారనీ, అసలు భయంభయంగానే ఎదగాలనీ మనకో సంస్కృతి వుంది. దీని కొనసాగింపే మనబడి. ప్రవేశించడం నుంచి పాఠాలు వల్లించడందాకా అనునిత్యం భయం ఒడిలోనే మన పిల్లలు బిక్కుబిక్కు మంటూ నేర్చుకొంటారు. అదనంగా వీళ్ళకి పరీక్షల భయం కూడా వుండాలని చాలామంది అనుకోడంలో విచిత్రమేముంది? బడి చేస్తున్న తప్పులకు, బోధనా విధానాల్లోని అస్తవ్యస్త విధానాలకు ఎవరు మార్కులువేసి, గ్రేడులుచేసి, పాసూ ఫెయిలూ తేలుస్తున్నారు? ఈ పని చెయ్యలేక పిల్లల్ని ఫెయిల్ చెయ్యాలని మనం చూస్తున్నాం. ఏ దేశంలోనూ ఇలా లేదు.

తెలుగు, ఇంగ్లీషు రెండు మీడియంలు ఒకచోట వుండరాదని, తెలుగు పిల్లల గాలి సోకితే ఇంగ్లీషు కాస్తా మైలపడి బలహీన పడిపోతుందని ఇంకో సిద్ధాంతాన్ని ముందుకు తెచ్చారు. రెండు భాషల్ని పిల్లలు సమాంతరంగా నేర్చుకోలేరా? రెండు భాషల వాతావరణాన్నీ మనం బడిలో కల్పించ లేమా? అసలు భాషా బోధనలోని వైఫల్యాల్ని కప్పిపుచ్చి పసిపిల్లల్ని విడదీయడం ఎంత దుర్మార్గం?

వీలున్నంతమంది పిల్లల్ని 8వ తరగతినుంచే వృత్తి విద్యలోకి తోసెయ్యాలనీ, అతికొద్దిమందిని మాత్రమే ఉన్నత విద్యకు అనుమతించాలనీ మరో ప్రతిపాదన తెస్తున్నారు. అందరు పిల్లలకూ పనీ – చదువూ రెండూ పాఠశాలల్లో కొనసాగడం, ప్రతి బిడ్డకూ ఏదోఒక వృత్తినైపుణ్యాన్ని అందించడం చాలా దేశాల విద్యా విధానం. అలాంటిది వదిలేసి మళ్ళీ పేదలందర్నీ ఉన్నత విద్యకు దూరం చేసే సరికొత్త కులవ్యవస్థను తేవడం ఏమిటి?

ఏకపక్షంగా, హడావుడిగా ప్రభుత్వాలు మార్పులు తెచ్చేస్తున్నాయి. ప్రజల్లో చర్చకు పెట్టినట్టు నటిస్తున్నాయి. అనుకొన్నవి అమలుచేసేస్తున్నాయి. బలమైన ప్రత్యామ్నాయ గళం విన్పించలేకపోతే, దానికి తగ్గ సామాజిక వేదికలు, ఉద్యమాలు నిర్మించకపోతే ఈ ప్రమాదాలు మనల్ని ముంచెత్తుతాయి. ప్రభువర్గంపై భ్రమలు వదలుకొని శాస్త్రీయ విధానాల్ని ముందుకు తేవడమే మనం చెయ్యాల్సినపని, చేపట్టాల్సిన కర్తవ్యం.

# జాతీయం అంతర్జాతీయం

## యూరిడైస్ రిపోర్టు

యూరోపియన్ యూనియన్‌లో 28 దేశాలలోని టీచర్ల ట్రైనింగ్, పని విధానం, వృత్తిపట్ల దృక్పథం విశ్లేషిస్తూ యూరిడైస్ రిపోర్టు వెలువడింది. ఇందులో వృత్యంతర విద్య, బడి పరిస్థితులు, ఇతర దేశాలకు టీచర్లుగా వెళ్ళగల సామర్థ్యం, ట్రైనింగ్‌కు కనీస అర్హత, మహిళా టీచర్ల శాతం తదితర అంశాలు వున్నాయి. అందులో కొన్ని ముఖ్యాంశాలు....

- ఉపాధ్యాయ వృత్తిలో ఎక్కువమంది మహిళలు వున్నారు.
- ఉపాధ్యాయుల్లో 3వ భాగం 40 ఏళ్ళలోపు వారు.
- అన్ని యూరప్ దేశాల్లో టీచర్ ట్రైనింగ్‌కు కనీస అర్హత బ్యాచిలర్ డిగ్రీ కాగా, 17 దేశాల్లో కనీస అర్హత పోస్టు గ్రాడ్యుయేషన్. టీచర్ ట్రైనింగ్ 4 సం॥ల నుండి 6 సం॥లు వుంటుంది.
- 27% మంది టీచర్లు వృత్తి కార్యక్రమాల్లో భాగంగా ఇతర దేశాలకు వెళ్ళివచ్చినవారే. ఈ సంఖ్య నోర్డిక్, బాల్టిక్ దేశాల్లో ఎక్కువ.

ఆర్థిక సంక్షోభం చుట్టుముట్టివున్న నేటి కాలంలో ప్రస్తుత విద్యారంగ స్థితి ఎలావుంది, ఉపాధ్యాయ వృత్తిలోకి నైపుణ్యం గలవారిని ఎలా ఆకర్షించాలో డైస్ రిపోర్టు వివరించింది. మెరుగైన జీతాలు, నిరంతర వృత్యంతర శిక్షణ అవసరమని సూచించింది.

## గత సంవత్సర యుద్ధాల ఖర్చు 14 ట్రిలియన్ డాలర్లు

ఇటీవల విడుదల చేసిన గ్లోబల్ పీస్ ఇండెక్స్ రిపోర్టు ప్రకారం గత సంవత్సరకాలంలో యుద్ధాలకై ప్రపంచం చేసిన ఖర్చు 14 ట్రిలియన్ డాలర్లు అంటే 140 వేల కోట్ల డాలర్లు. ఈ సంఖ్యను రూపాయిల్లోకి మార్చుకోండి! ఊహకు అందలేదు కదూ! ఇది ప్రపంచ స్థూల ఉత్పత్తిలో 13 శాతం. దాదాపుగా ఇంగ్లాండ్, ఫ్రాన్స్, జర్మనీ, కెనడా, స్పెయిన్, బ్రెజిల్‌ల ఉమ్మడి జాతీయ సంపదకంటే ఎక్కువ. ఈ రిపోర్టు సిరియా, ఇరాక్, ఆఫ్ఘనిస్థాన్‌లలో జరిగే యుద్ధాలవల్ల ఎక్కువమంది మృత్యువాత పడుతున్నారని తెలిపింది. సిరియా ప్రపంచంలో తక్కువ శాంతి వున్న దేశంగా వుందని, దాని తరువాత ఇరాన్, ఆఫ్ఘనిస్థాన్ వున్నాయని విశ్లేషించింది.

ఈ మూడు దేశాల్లో యుద్ధాలకు అమెరికానే కారణమని కూడా రిపోర్టు చెప్పింది. ప్రపంచ వ్యాప్తంగా యుద్ధాలలో చనిపోయే వారి సంఖ్య 2010లో 49000 వుండగా 2014 నాటికి 1,80,000కు పెరిగిందని, మధ్యప్రాచ్యం, ఉత్తర ఆఫ్రికా ప్రాంతం దీనికి నిలయంగా వుందని రిపోర్టు తెలిపింది. 2008 నుండి ప్రచురిస్తున్న గ్లోబల్ పీస్ ఇండెక్స్ 23 సూచికల ఆధారంగా నిర్ధారణలు చేస్తుంది.

## ప్రభుత్వ ఖర్చు తగ్గింపు - టీచర్ల జీతాలు నిలుపుదల

జింబాబ్వే ప్రభుత్వ ఖర్చు తగ్గింపు విధానం టీచర్లు, ఇతర ప్రభుత్వ ఉద్యోగులపై పడడంతో 3000 పైచిలుకు ఉపాధ్యాయుల జులై (2015) జీతాలు వారివారి అకౌంట్‌లలో జమ కాలేదు. చట్టబద్ధమైన సెలవుల్లో (మెటర్నిటీ లీవు, స్టడీలీవు, సిక్ లీవు, ఒకేషనల్ లీవు) వున్నా ప్రభుత్వ ఆడిట్ కాలంలో పనిచేయడం లేదని జీతాలు నిలుపుదల చేశారు. ఆడిట్ జరిగిన నెలలో డ్యూటీలో లేరు కాబట్టి వీరిని గోస్ట్ వర్కర్స్ అని సంబోధించింది.

జింబాబ్వే ఆర్థిక శాఖామంత్రి పాటిక్ చినమాసా "5 లక్షల ప్రభుత్వ ఉద్యోగుల జీతాల చెల్లింపు కష్టంగా వుందని" ప్రకటించిన నేపథ్యంలో ఇది జరిగింది. జింబాబ్వే టీచర్స్ అసోసియేషన్ (జెడ్ఐఎంటిఏ) దీనిపై స్పందిస్తూ దేశ అధ్యక్షుడు రాబర్ట్ ముగాబే తక్కువ జీతగాళ్ళ జీతాలు తగ్గించేముందు 70మంది మంత్రులుగల తన భారీ కేబినెట్ సైజు తగ్గించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మంత్రులు, వీరిచుట్టూ వున్న అత్యున్నత అధికారులు, వీరికయ్యే విపరీత ఖర్చు తగ్గించడం ద్వారా పొదుపుచర్యలు అమలు చేయాలని, తక్కువ జీతాలు పొందే టీచర్లు లాంటి వారిపై పొదుపు చర్యలు మానుకోవాలని సూచించారు.

## రాజస్థాన్‌లో అతి తక్కువ మహిళా టీచర్లు

పంచవర్ష ప్రణాళికలు, కమీషన్లు, పాలసీ స్టేట్‌మెంట్‌లు స్కూళ్ళలో మహిళా టీచర్ల సంఖ్య పెరగాలని చెప్పినా, అందుకనుగుణంగా అనేక రాష్ట్రాలు 50% వరకు రిజర్వేషన్ల ద్వారా మహిళలకు అవకాశం కల్పిస్తున్నా రాజస్థాన్‌లో ఇప్పటికీ మహిళా టీచర్లు 19% మాత్రమే. ఎడ్యుకేషనల్ రిసోర్స్ యూనిట్‌కు చెందిన జంద్యాల కామేశ్వరి, ఎన్‌యుఇపిఏకు చెందిన విమలా రామచంద్రన్ ప్రచురించిన సర్వే రిపోర్టు అనేక విస్తుపోయే వివరాల్ని తెలిపింది. జైసాల్మీర్, జలోర్, బార్‌మర్ జిల్లాల్లో మహిళా టీచర్ల సంఖ్య 9% లోపు మాత్రమే అని వెల్లడించింది. కనీసం సెకండరీ విద్యనుపొందే అవకాశాలు కూడా బాలికలకు తక్కువగా ఉండడం వల్ల ఈ స్థితి ఏర్పడిందని, అందుకు కులపరమైన, మతపరమైన అడ్డంకులు, వివక్షత కారణమని తెలిపింది. ప్రపంచంలో అత్యధిక నమోదు గల దేశాల్లో భారత్‌వున్నా రాజస్థాన్‌లో సెకండరీ స్థాయిలో ఎస్‌సి బాలికలు 13.28%, ఎస్‌టి బాలికలు 1.16% మాత్రమే నమోదవుతున్నారు. గ్రామాల్లో రాజపుత్రులు, ముస్లీంలు, ఎస్‌సి, ఎస్‌టిలు బాల్య వివాహాలు జరపడం కూడా బాలికావిద్య ఈ స్థితికి కారణమని సర్వే తెలిపింది.

## పాఠకుల అభిప్రాయాలు

ఆగస్ట్ సంచికలో ప్రచురించిన 'ది ఎకనమిస్ట్' కథ బాగుంది. ధనంకన్నా స్నేహానికి విలువనిచ్చే కథాంశం మమ్ముల్ని మంత్రముగ్దుల్ని చేసింది. రచయిత నతీష్‌మోహన్ రాజాగారికి అభినందనలు.

**- ఒఎస్ఎన్ మూర్తి,** అన్నవరం, తూర్పుగోదావరి జిల్లా

ఆగస్ట్ నెల పత్రిక చాలా బాగుంది. ముఖ్యంగా కవరపేజి, అబ్దుల్ కలాం గురించి వ్రాసిన సంపాదకీయం స్ఫూర్తిదాయకంగా ఉంది. నూతన విద్యా విధాన చర్చాపత్రం గురించి ఎమ్మెల్సీ వి.బాలసుబ్రహ్మణ్యంగారి వ్యాసం ఉపాధ్యాయులు, ప్రజానీకంలో ఆలోచన రేకెత్తించే విధంగా ఉంది.

**- కె.సతీష్‌కుమార్,** కర్నూలు

ఆగస్టు సంచికలో ప్రచురించిన వ్యాసాలు బాగున్నాయి. నియమ నిబంధనలు, సమకాలీన విషయాలపై వ్యాసాలు తదితర శీర్షికలు క్రమం తప్పక ప్రచురించండి. పత్రిక మిస్సింగ్‌లు తగ్గాయి. ధన్యవాదాలు.

**- జి.ప్రభాకర్,** నెల్లూరు

# డిటెన్షన్ విధానం వద్దు

పాఠశాల విద్యలో తిరిగి డిటెన్షన్ విధానం ప్రవేశపెట్టాలని కేంద్ర విద్యా విషయాల సలహామండలి (సిఎబిఇ) సిఫారసు చేసినట్లు కేంద్ర మానవ వనరుల శాఖామంత్రి స్మృతి ఇరానీ ఆగస్టు 19న ఢిల్లీలో జరిగిన విద్యామంత్రుల, అధికారుల సమావేశంలో ప్రతిపాదించారు. రాష్ట్ర ప్రభుత్వాల నుండి వ్రాతపూర్వక హామీలు తీసుకుని తుది నిర్ణయాన్ని తీసుకుంటామని స్మృతి ఇరాని ప్రకటించారు. 10వ తరగతి వరకు ఎలాంటి ఆటంకం లేకుండా చదువుకోవడానికి వీలున్న ప్రస్తుత 'నాన్ డెటెన్షన్ విధానాన్ని' రద్దు చేయాలని సిఎబిఇ నిర్ణయించి ఈ ప్రతిపాదనలు చేసింది. నాన్‌డిటెన్షన్ విధానం వలన నాణ్యత, ప్రమాణాలు లేకుండానే విద్యార్థులు పై తరగతులకు పోతున్నారని కావున పరీక్షా ఫలితాలు ఆధారంగానే పై తరగతులకు ప్రమోట్ చేయాలని అంటున్నారు. కేంద్ర ప్రభుత్వం దీనిపై దేశ వ్యాపిత చర్చకు తెరలేపింది. పాఠశాల విద్యలో కేంద్ర పెత్తనానికిదో ఉదాహరణ. తెలుగు రాష్ట్రాల మంత్రులు దీనికి సానుకూలంగా స్పందించినట్లు మీడియాలో వచ్చిన వార్తలు బట్టి తెలుస్తుంది.

**విద్యాహక్కు చట్టం సెక్షన్ 16లో "బడిలో చేరిన బాలలను ప్రాథమిక విద్య పూర్తయ్యేవరకు ఏ తరగతిలోనైనా మళ్ళీ కొనసాగించకూడదు. బడి నుండి తీసివెయ్య కూడదు".** అని పేర్కొంది. ఈ నిబంధనలు సవరించాలని కేంద్ర ప్రభుత్వ ఆలోచన.

### నాన్ డిటెన్షన్ విధానం ఎందుకు పెట్టారు?

1971లో ఆంధ్రప్రదేశ్‌లో నాన్ డిటెన్షన్ విధానం ప్రవేశపెట్టారు. నాడు రాష్ట్ర అక్షరాస్యత 21.19 శాతం ఉండేది. దేశ అక్షరాస్యత 34.45 శాతంగా ఉండేది. పాఠశాలలో చేరకపోవడం ఒక సమస్య అయితే చేరిన వారు పెద్ద సంఖ్యలో డ్రాపౌట్ కావడం వలన నాడు నిరక్షరాస్యత ఎక్కువగా వుండేది. నాడు ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లల నమోదు ఎక్కువగా వుండేది. పిల్లలు ఎక్కువ. ఉపాధ్యాయులు తక్కువ. ఏకోపాధ్యాయ పాఠశాలలూ ఎక్కువే. మౌలిక వసతులు లేవు. స్వాతంత్ర్యానంతరం మొదటి తరం తల్లిదండ్రులు వారి పిల్లలకు చదువు అబ్బడం లేదని వారి కుల వృత్తులు, వ్యవసాయ, ఇంటి పనుల్లో ఉపయోగించుకునేవారు. ఒకే తరగతిలో ఎక్కువ సంవత్సరాలు నిలకడగా ఉండడం వలన చదువు పట్ల శ్రద్ధ, ఆసక్తి తగ్గడంతో బడి మానివేసేవారు. **ప్రభుత్వం విద్యావ్యవస్థను మెరుగుపరచడానికి చర్యలు తీసుకోవడం మానేసి నాన్ - డిటెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టి చేతులు దులుపుకుంది. ప్రభుత్వ ఉద్దేశ్యమేదైనా హాజరును బట్టి పై తరగతులకు పంపిండచడం వలన డ్రాపౌట్ శాతం కొంత తగ్గింది. చదువు కొనసాగే దానికి ఉపయోగపడింది.** సంవత్సరాల తరబడి ఒక తరగతిలో నిలకడగా ఉన్నవారు వయోతారతమ్యం వలన అవమానానికి గురై బడిమానివేసే పరిస్థితి తగ్గింది. వయస్సు పెరిగే కొద్దీ పై తరగతుల విషయాలు అర్థం చేసుకొనే అవకాశం కలిగింది. భాషా నైపుణ్యాలు లేకపోయినా వినడం ద్వారా విషయ అవగాహన కలిగింది. పరీక్షల భయం తగ్గింది. 7వ తరగతి వరకు కనీస చదువు నిరాటంకంగా కొనసాగింది.



ఐ.వెంకటేశ్వరరావు
UTF రాష్ట్రఅధ్యక్షులు

2008 జనవరిలో ఏడవ తరగతి కామన్ ఎగ్జామినేషన్‌ను కూడా విద్యాశాఖరద్దు చేసింది. అన్ని తరగతుల బోధనకు అవసరమైన సబ్జెక్టు టీచర్ల నియామకాలు చేయలేకపోయామని, సెకండరీ గ్రేడ్ టీచర్లే బోధిస్తున్నారని, ప్రైవేట్ యాజమాన్యాలు ఫలితాల కోసం అక్రమ చర్యలకు పాల్పడుతున్నారని, పరీక్షల నిర్వహణ ఫార్స్‌గా మారిందని, మార్కుల కోసం పరీక్షలు నడపడంలో అవకతవకలు జరిగాయని ప్రభుత్వం కామన్ పరీక్షా విధానం రద్దు చేసింది. దీన్ని సంఘాలు స్వాగతించాయి.

### నాన్ డిటెన్షన్ కొనసాగించాలి!
### నాణ్యత ప్రమాణాలు పెంచేందుకు చర్యలు తీసుకోవాలి!!

చదువుల్లో పరీక్షలు ఒక భాగం మాత్రమే. విద్యార్థి సామర్థ్యాలను అన్ని కోణాల్లోను మూల్యాంకం చేయాలని సిసిఇ విధానం చెబుతుంది. ప్రాథమిక స్థాయి పరీక్షల్లో మార్కులు ఆధారంగా వారి భవిష్యత్‌ను నిలుపుదల చేయడం సరికాదు. నేడు ప్రభుత్వ పాఠశాలల్లో వెనుకబడిన సామాజిక తరగతుల పిల్లలే చదువుతున్నారు. వీరి ఆర్థిక సామాజిక నేపధ్యం దృష్టిలో పెట్టుకోవాలి. ఒకరు, ఇద్దరు ఉపాధ్యాయులతో పాఠశాల నడిస్తే ప్రమాణాలు ఆశించలేము. నేడు రాష్ట్రంలో ఇటువంటి పాఠశాలలే ఎక్కువ. రిపోర్టులు, సమావేశాలు, ఇతర పనుల పేరుతో పనిదినాలు తగ్గిపోతున్నాయి. ప్రమాణాల పేరుతో బడికి దూరం చేయడం తగదు. నాణ్యమైన ప్రమాణాలతో కూడిన విద్యను అందించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. ప్రమాణాలు లేవని పిల్లలను తప్పుపట్టడం కాకుండా ప్రమాణాలు, నాణ్యత పెంపుకు వ్యవస్థీకృత లోపాలు సరిదిద్దాలి.

### ఉపాధ్యాయుడు సామాజిక బాధ్యతను దృష్టిలో పెట్టుకోవాలి

ప్రభుత్వంవైపు నుండి, పాఠశాల వ్యవస్థలో ఎన్నిలోపాలున్నా ఉండవచ్చు. పాఠశాలలో ఒకరు ఇద్దరు ఉపాధ్యాయులే ఉండవచ్చు. బడిలోచేరి తనవద్ద ప్రాథమిక, ప్రాథమికోన్నత స్థాయివరకు 8 సంవత్సరాలుచదువుతున్న విద్యార్థులలో ఎక్కువ మంది విద్యార్థులు కనీస స్థాయిలో ఎందుకు లేరని ఉపాధ్యాయుడు ప్రశ్నించుకోవాలి. తన బాధ్యతగా స్వీకరించాలి. బోధనలో ఉండే లోపాలు సరిదిద్దుకోవాలి. **పాఠశాల విద్యలో సర్వేలు బాధాకరంగానే ఉన్నాయి. తగినంత మంది ఉపాధ్యాయులున్న చోట కూడా కనీస స్థాయిలు బాగానే ఉన్నాయని చెప్పలేక పోతున్నాము. పర్యవేక్షణ లేకపోవడం వలనే నాణ్యత ప్రమాణాలు లేవని కొందరు సిద్దాంతీకరిస్తున్నారు. పర్యవేక్షణ ఉంటేనే ఉపాధ్యాయులు పనిచేస్తారనే వాదన ఉపాధ్యాయ వృత్తికి అవమానకరం.** ఏ పర్యవేక్షణాధికారి కొరకు మనం పనిచేయడం లేదని, విద్యార్థుల భవిష్యత్తే లక్ష్యంగా పనిచేస్తున్నామనే ఆత్మవిశ్వాసం ఉపాధ్యాయులలో ఉండాలి.

### ప్రభుత్వం బాధ్యత నుండి వైదొలగరాదు

నాన్ డిటెన్షన్ విధానం ప్రవేశపెట్టినపుడుగానీ, మళ్ళీ డిటెన్షన్ విధానం పెట్టాలని భావిస్తున్న ప్రభుత్వాలు పరీక్ష విధానం, నాణ్యత గురించి మాట్లాడంతోనే సరిపోదు. ప్రభుత్వ విద్యా విధానాన్ని బలహీన పర్చింది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే. పాఠశాలల ఏర్పాటు, ఉపాధ్యాయుల నియామకం, బోధనా విధులు, పని దినములు, సిలబస్, నిరంతర సమగ్ర మూల్యాంకనం, చదువుల్లో వెనుకబడిన వారికి అదనపు బోధన చేయడం వంటి చర్యలు నిర్ణీత కాలపరిధిలో పటిష్టంగా అమలు చేయాలని విద్యాహక్కుచట్టం పేర్కొంది. ఈ పనిచేస్తే కనీస అభ్యసన సామర్థ్యాలు లేవనే సమస్య ఉత్పన్నం కాదు. ఇవి రాకపోతే విద్యార్థిని దోషిగా నిర్ణయించి డిటెన్షన్ చేయడం అన్యాయం అవుతుంది. అందరికి విద్య అనే నినాదానికి ఆటంకం ఏర్పడుతుంది. పిల్లవాడికి పరీక్షల భయం లేని, ఒత్తిడి లేని విద్య అందించాలనేది అధిక సంఖ్యాకుల భావన. నాన్ డిటెన్షన్ విధానం ఉన్నప్పటికీ ఒకటవ తరగతిలో చేరిన విద్యార్థులందరూ 10వ తరగతి వరకు రావడంలేదు. ఎస్సీ, ఎస్టీ ఇతర వెనుకబడిన తరగతుల్లోను, బాలికల్లో డ్రాపౌట్ శాతం నేటికి అవమానకరంగానే ఉన్నది. **ప్రతి విద్యార్థికి 10వ తరగతి వరకు పాఠశాల విద్యకొనసాగించే విధంగా చర్యలు తీసుకోవాల్సి ఉంది. ప్రభుత్వాలు ఆవైపు ఆలోచించకుండా మళ్ళీ డిటెన్షన్ విధానం తీసుకురావడం తిరోగమన చర్యే అవుతుంది.** నాన్ డిటెన్షన్ విధానానికే ప్రభుత్వం కట్టుబడి వుండాలని డిమాండ్ చేస్తున్నాము.

# “మేథో భారత్ నిర్మాణానికి గురువులే సారథులు”



“పుస్తకాలు వేలకొద్దీ ముందున్నా వాటిని అర్థం చేసుకుని వాటి పరమార్థాన్ని చెప్పగలిగే వారు లేకుంటే వ్యర్థం. అందుకే గురువు మన జీవితానికి అర్థం చెప్పే ఓ దైవం'' అంటారు దాశరథి కృష్ణమాచార్యులు. గురుశిష్యుల సంబంధాలు విడదీయరాని బంధాలు. బతుకుబడిలో తొలి గురువు అమ్మ అయితే, విద్యార్థికి సకల విద్యాబుద్ధులను నేర్పి జ్ఞానవంతులుగా, గుణవంతులుగా, సంస్కారవంతులుగా తీర్చిదిద్ది సమాజంలో ఎలా బతకాలో నేర్పేది గురువు. అందుకే అంటారు బండరాయిని అందమైన శిల్పంగా మలిచేది శిల్పి అయితే అజ్ఞానవలయంలో బతుకుతున్న ప్రాణమున్న రాయిని విజ్ఞానవంతునిగా తీర్చిదిద్దే గురువూ ఓ శిల్పే. గురు శిష్యుల బంధం అన్ని అనుబంధాలకంటే మిన్న. అలాంటి గురువులను సందర్భం వచ్చినప్పుడు గుర్తుంచుకుని తగు రీతిలో సన్మానించుకోవడం విద్యార్థుల కర్తవ్యం. గురువును మరిచిన శిష్యుడు జీవించివున్నా జీవంలేని శరీరంతో సమానం అంటాడో మేధావి. ఉత్తమ వ్యక్తిత్వాన్ని, గుణ గణాలను, చదువూ సంస్కారాన్ని అందించిన గురువులకు ఎంతచేసినా కొంత తక్కువగానే ఉంటుంది. గురు పూజోత్సవం పేరుతో భారత రాష్ట్రపతి స్వర్గీయ సర్వేపల్లి రాధాకృష్ణన్‌ను స్మరించుకుంటూ ప్రతియేటా సెప్టెంబర్ 5న గురువులను సత్కరించుకోవడం సంప్రదాయంగా మారింది. ఎంత ఉన్నత స్థితికి చేరినా, ఈ రోజున తనకు పాఠాలు చెప్పిన ఉపాధ్యాయులను గుర్తుంచుకొని ఘనంగా సన్మానిస్తుంటారు. దీనినే ఉపాధ్యాయ దినోత్సవం అనికూడా అంటూ ఉంటాము.



ఏ.వి.సత్యనారాయణ
గుంటూరు జిల్లా

ప్రజల మన్ననలను పొందిన రాష్ట్రపతులు, శాస్త్ర వేత్తలు, విద్యా వేత్తలు మన దేశంలో ఎందరో ఉన్నారు. కానీ భారత దేశమంతటా లక్షలాదిమంది విద్యార్థుల మనసుల్ని చూరగొన్న వారు అరుదుగా వుంటారు. అలాంటి గురువులలో ఉత్తమోత్తమ నవభారత గురువుగా ఖ్యాతి గడించిన వ్యక్తి స్వర్గీయ అబ్దుల్ కలాం. కలాం తాను గొప్ప శాస్త్రవేత్త అయినా, రాష్ట్రపతి అయినా ప్రపంచ దేశాలు గుర్తించిన మేధావి అయినా పిల్లలే ఆయనకు అభిమానులు. ఆయన జీవితంలో నేర్చుకున్న ఎన్నో విలువైన పాఠాలు నేటి తరానికి చెప్పేందుకు గురువుగా మారారు. ఎన్నో పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో సైన్స్‌ను జీవితానుభవాలతో మిళితంచేసి విద్యార్థులకు బోధన చేసేవారు. చిన్నారుల ప్రశ్నలకు సరదాగా సమాధానాలిస్తూ, వారి గొప్ప కలలకు గౌరవాన్నిస్తూ, వారి ఆలోచనా పరిధులను విస్తరిస్తూ విజ్ఞాన భారతావనికి విద్యార్థి సైన్యాన్ని తయారుచేసి ఆదర్శ గురువుగా ఖ్యాతినార్జించారు. అలాంటి గురువే ఒకానొక సందర్భంలో శిష్యుడుగా మారాడు. భారత రాష్ట్రపతిగా పదవినలంకరించిన తరువాత ఒకసారి చెన్నైలో తనకు ఎనిమిదో తరగతిలో సైన్స్ పాఠాలు బోధించిన శివ సుబ్రహ్మణ్య అయ్యర్ అనే టీచర్‌ను గుర్తించి ఆయనను తనతోపాటే వేదికపైకి ఆహ్వానించి కూర్చుండ బెట్టుకొని ఘనంగా సత్కరించి తన గురుభక్తిని చాటుకున్నాడు. అందరికీ ఆదర్శంగా నిలిచాడు. ఎందు కంటే పక్షులు ఎలా ఎగరగలుగుతున్నాయి అనే విషయంపై అయ్యర్ వివరించిన తీరు తన హృదయాన్ని గట్టిగా హత్తుకున్నదట. చంద్రునిపై రాకెట్ సరైన సమయంలో ప్రయాణించి దిగగలిగితే ప్రయోగం విజయ వంతమైనట్లే. అదే విధంగా పక్షులు కూడా ఎత్తైన నింగిలోకి ఎలాంటి ఆధారం లేకుండా ఎగుర గల్గుతున్నాయంటే వాటికున్న మేధాశక్తి అనిర్వచనీయమైనది. **అందుకే కలాం అంటారు ఉపాధ్యాయుడు శిష్యులను ఆకాశమంత ఉన్నత స్థాయికి చేర్చగలిగే లాంచింగ్ ప్యాడ్ వంటి వాడని.** అలాంటి భవిష్యత్ భారత నిర్మాణానికి ఉత్తమ పౌరులను తయారుచేసే ఉపాధ్యాయులకు కలాం ఆదర్శం కావాలి.

ప్రాచీన భారతంలో ఎందరో గురువులు తమ శిష్యులకు ఉత్తమ విద్యాబుద్ధులు నేర్పివారిని విజ్ఞానవంతులుగా, ఆదర్శమూర్తులుగా తీర్చిదిద్దారు. శ్రీరామునికి వశిష్ఠుడు, శ్రీకృష్ణునికి సాందీప ముని గురువులు. మహాభారతాన్ని రచించిన వ్యాసుడు, రామాయణ కావ్యాన్ని రచించిన వాల్మీకి గురువులే. చాణుక్యుడు మగధ రాజులకు గురువుగా వ్యవహరించి ‘అర్థశాస్త్రం’ గ్రంథాన్ని రచించి రాజులు ఎలా పరిపాలన చేయాలో, ప్రజల్ని ఎలా చూసుకోవాలో వివరించాడు. శంకరాచార్యులు, రామానుజాచార్యులు, రామ కృష్ణపరమహంస, స్వామి వివేకానంద, మహాత్మా గాంధీ, రవీంద్రనాథ్ ఠాగూరువంటివారు తమ ఉపన్యాసాల ద్వారా, ఆచరణల ద్వారా ప్రపంచంలో గొప్ప గురువులుగా ప్రశంసలు అందుకున్నారు.

ఆధునిక కాలంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్, సావిత్రి బాయిపూలె, మాంటిస్సోరి, జైమ్ ఎస్కలాంట్, సీవీరామన్, జగదీశ చంద్రబోస్, హర్ గోవింద్ ఖొరానా వంటివారు వివిధ రంగాల్లో నిష్ణాతులుగా తయారయినా వారుముందు గురువులుగానే తమ జీవితాన్ని ప్రారంభించారు. గురు భక్తిని చాటుకోవడానికి పేదరికం, ఉన్నత స్థితి అడ్డుగోడలుకాదు. తల్లిదండ్రుల తరువాత స్థానాన్ని సమాజంలో పొందినవారు ఆచార్యులే. అందుకే అంటుంటాం “మాతృదేవోభవ, పితృ దేవోభవ, ఆచార్యదేవోభవ” అని. గురువు అనేవాడు ప్రేమ, అప్యాయతలను విద్యార్థులకు పంచే వ్యక్తిఅయి ఉండాలి. ఉత్తమ గుణాలను అందించే మార్గదర్శకుడై ఉండాలి. అలాంటి గురువులు సమాజంలో ఎక్కడున్నా పూజ్యనీయులు, గౌరవింపదగిన వారు. తల్లిదండ్రులు జీవితాన్ని మాత్రమే ఇస్తారు. అయితే ఆ జీవితాన్ని సమాజంలో అర్థవంతంగా తీర్చిదిద్దే బాధ్యతను గురువు భుజాన వేసుకుంటాడు. అందుకే అంటాము “గురుఁడే తల్లియు, దండ్రియు / గురుఁడే దైవంబు బంధుకోటియు హితులన్ / గురుఁడే యని నమ్మిన సు / స్థిరభావుల కన్యమున్నదే చిక్కన్నా!!” అని. అలాంటి గురువులు ప్రస్తుత సమాజంలో ఉన్నారా అనే సందేహం కూడా అప్పుడప్పుడు కలుగుతుంది. వర్తమాన సమాజంలో గురుశిష్య

(తరువాయి 8వ పేజీలో)




# ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో పిల్లల్ని చదివించని ఉద్యోగులపై చర్య తీసుకోవాలి!

## అలహాబాద్ హైకోర్టు తీర్పు

"ప్రభుత్వ విద్యారంగం నుండి వచ్చిన అనేక రిట్ పిటీషన్లు పరిశీలించి జస్టిస్ సుధీర్ అగర్వాల్ 35 పేజీల తీర్పునిస్తూ ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలో ప్రాథమిక విద్యపై కొంత చెప్పాల్సిన అవసరం కోర్టుకుందని క్రింది వ్యాఖ్యలు చేశారు. దీనిపై మీ స్పందనను ఆహ్వానిస్తూ తీర్పు ముఖ్యాంశాలను ప్రచురిస్తున్నాం."

దుస్థితిలో వున్న రాష్ట్ర ప్రాథమిక విద్యారంగం అందుకు బాధ్యులైన విద్యాశాఖ మరియు ఉన్నతాధికారుల వల్ల అనేక వాజ్యాలు వస్తున్నందువల్ల ప్రాథమిక విద్య గురించి కోర్టు కొంత చెప్పాల్సిన అవసరం వుంది. ఉత్తరప్రదేశ్‌లో ప్రాథమిక విద్య బోర్డ్ ఆఫ్ బేసిక్ ఎడ్యుకేషన్ ద్వారా నడిచే సంగతి అందరికీ తెలిసిందే. ఈ బోర్డు ఆధ్వర్యంలో 1.40 లక్షల స్కూళ్ళు నడుస్తున్నాయి. ఇందులో పనిచేసే హెడ్మాష్టర్లు, టీచర్లు లక్షల సంఖ్యలో వుంటారు. డివిజన్ బెంచ్ 2013 నవంబర్‌లో గుర్తించిన ప్రకారం 2.70 లక్షల టీచరు పోస్టులు ఖాళీగా వున్నాయి. వేలాదిగా పోస్టులు భర్తీ చేయదలచినా అధికారుల అనాలోచిత, క్రమశిక్షణారాహిత్య, నిర్లిప్త వైఖరివల్ల లెక్కలేనన్ని వాజ్యాలు కోర్టుకెక్కడమే కాకుండా మొత్తం నియామక ప్రక్రియ నిజాయితీ మరియు బాధ్యత లేనిదిగా మారింది. పదేపదే నియమ నిబంధనలు మార్చిన అనాలోచిత శాసనాల వల్ల ఈ పరిస్థితి మరింత దిగజారింది.

కోర్టు అవగాహన ప్రకారం చిన్న పిల్లలకు విద్యనందించే ప్రభుత్వ స్కూళ్ళు 3 తరగతులుగా వున్నాయి. అందులో 90%మంది పిల్లలు చదువుకొనే స్కూళ్ళు అత్యంత హీనస్థితిలో వున్నాయి.

సంఖ్యలో తక్కువ అయినా ధనిక వర్గాలచే నడుపబడే "బ్రాండెడ్" స్కూళ్ళు మరియు క్రిస్టియన్ మైనార్టీ నడిపే కొన్ని కాన్వెంట్ స్కూళ్ళు మొదటి తరగతికి చెందినవి. ఈ స్కూళ్ళలో దిగువ మధ్యతరగతి, పేద వర్గాల పిల్లలు ప్రవేశించే అవకాశం వుండదు. ఈ స్కూళ్ళు ధన వంతులు, ఉన్నతాధికారులు, మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, శాసన సభ్యులు మరియు ఉన్నత మధ్య తరగతి పిల్లల విద్యావసరాలు తీర్చుతాయి. ఇక్కడ పిల్లల్ని చేర్చుకోవడమే పెద్ద ప్రహసనంగా వుంటుంది. అడ్మిషన్ నిబంధనలు కఠినతరంగా వుంటాయి. ఈ స్కూళ్ళు సౌకర్యాలలోను, బోధనలోను మరియు ఇతర సదుపాయాల్లో అత్యుత్తమ ప్రమాణాలతో వుంటాయి. వీటిని Elite Schools (కులీన పాఠశాలలు) అంటారు.

రెండవ తరగతి ప్రాథమిక పాఠశాలలు సహజంగా వ్యక్తులు, ప్రైవేట్ సంస్థలు నడుపుతుంటాయి. ఇవి దిగువ మధ్యతరగతికి చదువు నందిస్తుంటాయి. ఇందులో సౌకర్యాలు కులీన పాఠశాలల్లో మాదిరి ఆధునికంగా ఏమీవుండవు. బోధకులు పరవాలేదు. వీటిని Semi Elite Schools (అర్ధ కులీన పాఠశాలలు) అంటారు.

ఇకపోతే మూడవ తరగతి స్కూళ్ళు అన్నీ బోర్డు నడిపే ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు. వీటిని Common man schools (సామాన్యుల స్కూళ్ళు) అంటారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోవున్న స్థోమతలేని జనం పిల్లలకు ఇవి చదువునందిస్తాయి. ఈ స్కూళ్ళలో రాష్ట్రంలో 90%మంది పిల్లలు వుంటారు. పట్టుకోవాల్సిందంతా ఇక్కడే వుంది.

ప్రాథమిక విద్య 6-14 పిల్లల ప్రామాణిక హక్కుగా రాజ్యాంగం ప్రస్తుతం గుర్తించింది. ఈ బాధ్యత నెరవేర్చడానికి ప్రభుత్వం బోర్డు స్కూళ్ళు నడుపుతోంది. ఈ స్కూళ్ళలో విద్య ఉచితం. స్వాతంత్ర్యానం తరం 65 సంవత్సరాల తర్వాత కూడా కనీస ఆహ్లాదకర పరిస్థితులు లేని, త్రాగునీరు లేని స్కూళ్ళుగా ఇవి వున్నాయి. తరగతి గదులు శిధిలావస్థలో వున్నాయి. చాలా చోట్ల తరగతులు ఆరుబైటనే నడుస్తుంటాయి. వ్యవస్థ మొత్తంగా శిధిలావస్థలో వుంది. పేద ప్రజల చదువుకోసం, సంక్షేమంకోసం పెద్ద మొత్తంలో డబ్బు ఖర్చు పెడుతున్నా ఈ స్కూళ్ళలో ఏ మాత్రం పురోగతి లేదు. ఈ స్కూళ్ళ పరిస్థితులు ఎందుకు మెరుగవడం లేదో అర్థం చేసుకోవడం పెద్ద కష్టమేమీకాదు. స్పష్టంగా కన్పించే కారణం ప్రభుత్వం వీటిని చూసే స్థితిలో లేదు. పాఠశాల నిర్వహణలో ప్రభుత్వపు నిజమైన జోక్యం లేదు. ఎవ్వరికైనా కాస్త డబ్బు దస్కం వుంటే తమ పిల్లల్ని మొదటి రెండు తరగతుల స్కూళ్ళకు పంపుతున్నారు తప్ప తమ నివాస ప్రాంతంలో నడిచే బోర్డు స్కూళ్ళకు పంపడం గురించి అస్సలు ఆలోచించడం లేదు. జిల్లా కలెక్టరు, పోలీస్ ఉన్నతాధికారి లేదా ప్రభుత్వ ఉద్యోగి తమ పిల్లల్ని కులీన పాఠశాలలకే పంపుతున్నారు. అందువల్ల పాలనా వ్యవస్థకు ఈ బోర్డు స్కూళ్ళ నిర్వహణ, అవసరాలు చూసే మనసు కూడా లేదు. ఇవి రాజకీయ లబ్దికోసమేగాని నిజమైన విద్యావసరాలు తీర్చేవిగా లేవు. రెండు పూటలా తిండికి నానా కష్టాలు పడుతున్న పేదవారి విద్యావసరాలు ఈ "సామాన్యుల స్కూళ్ళు" తీర్చాలి. ఈ వ్యవస్థ ఏదైతే వాళ్ళకు ఇచ్చిందో "అది ఎలావుంది, ఎక్కడ వుంది"తో నిమిత్తం లేకుండా ఉపయోగించు కోవడమే వాళ్ళకున్న ఒకేఒక అవకాశం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాథమిక పాఠశాలలను మెరుగుపర్చాలని పదేపదే చెబుతుంటారు కానీ కిందిస్థాయిలో అమలుపర్చిందిలేదు.

కఠోర సత్యం ఏమంటే బోర్డు నడిపే ఈ సంస్థలు పరాకాష్టకు చేరిన దుర్వినియోగం, దుష్పరిపాలన, అంతులేని అవినీతికి నిలయాలు. నాణ్యమైన బోధన ఇక్కడ ఊహించలేం. ఇక్కడి బోధకుల స్థాయిని పెంచడానికి ఎవ్వరూ పట్టించుకోరు. లక్షలాది ఖాళీల భర్తీకి పోటీ పడడం రాజకీయ అవసరంకోసమే. భర్తీ చేయడం ద్వారా తమకు కట్టుబడి వుండే ఓటర్లను సృష్టించుకొంటారు. అతను నిరక్షరాస్యుడు కాకపోవచ్చు కానీ ప్రాథమిక పాఠశాలలో బోధించే శక్తికలవాడు మాత్రం కాదు. ఇక్కడ ఉద్యోగం పొందే టీచర్లు తమ పిల్లలకు కూడా చదువు

చెప్పగలశక్తి లేనివారు. 1972,1975,1978,1981 చట్టంలోని నియమనిబంధనల ఆధారంతో ప్రభుత్వం ఖాళీలను సరైన విద్యార్హత కూడా లేని శిక్షామిత్ర వంటివాళ్ళతో నింపుచున్నది. ఇటువంటి వారిని టీచర్లుగా నియమించడం ప్రస్తుతం వున్న విద్యా ప్రమాణాలతో రాజీపడడమే. అధికారులు, రాజకీయ నాయకులు, ధనికులు తమ పిల్లల్ని కులీన స్కూళ్ళలో చదివించుకొన్నంత కాలం బోర్డు నడిపే ప్రాథమిక పాఠశాలల్ని ఎవ్వరూ పట్టించుకోరు.

సామాన్యుల స్కూలు ప్రమాణాలు ఎంత వీలైతే అంత తగ్గించడానికి పెద్ద పోటీయే నడుస్తోంది. ఈ స్కూళ్ళ మెరుగుదలకై తక్షణం కేంద్రీకరించాల్సిన సమయం ఆసన్నమైంది. ప్రభుత్వం నుండి జీతభత్యాలు మరియు ఇతర సౌకర్యాలు పొందు తున్న వారి పిల్లల్ని బోర్డు నడిపే పాఠశాలలకు పంపడం నిర్బంధం చేయాల్సిన సమయం ఆసన్నమైంది. ఎవరైనా దీన్ని ధిక్కరించి కులీన ప్రైవేట్ పాఠశాలకు పంపితే దండించడానికి ఒక ఏర్పాటు చేయాలి. ఇలా చేయడం ద్వారా మాత్రమే ఈ ప్రభుత్వ స్కూళ్ళు మనగలుగుతాయి. ఇది సామాజిక సమానత్వానికి దారితీస్తుంది. సామాన్యుల పిల్లలు ఉన్నత వర్గాల పిల్లలతో కలిసిమెలసి వ్యవహరించడానికి, వారి ఆత్మ విశ్వాసం పెంపుకు, ఇతర అవకాశాలకు ఇది దోహదకారి అవుతుంది. అట్టడుగు నుండి సామాజిక మార్పుకు ఆస్కారమిస్తుంది. క్రింది స్థాయిలో ఇలా పిల్లల్ని కలపడం అనేక మంచి పరిణామాలకు దారిస్తుంది. అధికారులు, ఉద్యోగులు తమ పిల్లల్ని బోర్డు స్కూళ్ళకు పంపడం వల్ల ఆ స్కూళ్ళ అవసరాలపై వీళ్ళు దృష్టిసారించడానికి తద్వారా ఆ స్కూళ్ళ ప్రమాణాలు పెరగడానికి ఉపయోగపడుతుంది.

బోర్డు అధికారుల అనాలోచిత, నిర్లక్ష్యవైఖరి, వాళ్ళు నిరంతరం ఇచ్చే తప్పుడు ఉత్తర్వులు వల్ల ప్రాథమిక ఉపాధ్యాయుల నియామకాలు వాయిదాపడడమే కాదు అనేక వాజ్యాల వల్ల కోర్టుమీద ఒత్తిడి పెరుగుతోంది. సంబంధిత అధికారులు కాస్త మనసుపెట్టి రిక్రూట్‌మెంట్ సరిగాచేస్తే ఈ వాజ్యాల బెడద తప్పుతుంది.

కావున ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ ప్రధానకార్యదర్శిని ఆదేశించేదేమంటే ఎవ్వరైతే ప్రభుత్వం నుండి జీతభత్యాలు పొందుచున్నారో ప్రభుత్వ ఉద్యోగులు, లోకల్ బాడీల్లో పనిచేసేవారు, ప్రజాప్రతినిధులు, న్యాయ వ్యవస్థలో పనిచేసేవారు ప్రాథమిక తరగతుల వయస్సుగల తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలకు పంపేటట్లుగా చర్యలు తీసుకోవాలి. దీనిని అమలుపర్చని వారిని దండించాలి. ఎలాగంటే ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగి / ప్రజాప్రతినిధి తమ పిల్లవాడ్ని ప్రభుత్వబడికి పంపకుండా ప్రైవేట్ స్కూల్‌కు పంపితే అక్కడ తను చెల్లించే ఫీజు ప్రభుత్వబడి నిధులకు నెలనెలా చెల్లించాలి. ఈ మొత్తం ప్రభుత్వబడుల అభివృద్ధికి వెచ్చించాలి. ఆ కాలానికి సదరు ఉద్యోగి ఇంక్రిమెంట్లు, ప్రమోషన్లు ఆపాలి. ఇది వివరణ మాత్రమే. ప్రభుత్వం తగు చర్యలు తీసుకొని వీరి పిల్లలు ప్రభుత్వ బడుల్లో కొనసాగే విధంగా చూడాలి.

ప్రభుత్వ ప్రధానకార్యదర్శి 6 నెలలలో తగు చర్యలు తీసుకొని వచ్చే విద్యా సంవత్సరం నుండి అమలయ్యేటట్లు చూడాలి. అఫడవిట్ ద్వారా రిపోర్టు కోర్టుకు 6 నెలలలోగా సమర్పించవలసిందిగా ఆదేశించడమైనది. ☯

---

**(6వ పేజీ తరువాయి)**

**"మేథో భారత్ నిర్మాణానికి గురువులే సారథులు"**

సంబంధాలు అనేక విమర్శలకు దారితీస్తున్నాయి. ఎంతో పవిత్రంగా ఈ వృత్తిని స్వీకరించిన ఉపాధ్యాయులు పోనుపోనూ విద్యార్థులతో అనైతిక సంబంధాలను ఏర్పరుచుకుంటూ వృత్తికి కళంకాన్ని తేవడమే కాకుండా, విద్యార్థుల ఆత్మహత్యలకు కారకులౌతున్నారు. పలు విమర్శలకు గురవుతున్నారు. **ఇలాంటి వారు ఈ వృత్తిలో కొనసాగేకన్నా తప్పుకోవడం మంచిది.**

స్వర్గీయ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం అయిన సెప్టెంబర్ 5న మన దేశంలో ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటుంటే ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాల్లో ఈ ఉత్సవాన్ని వివిధ నెలల్లో వివిధ తేదీలలో జరుపుకోవడం చూస్తున్నాం. యునెస్కో 1994లో చేసిన తీర్మానం ప్రకారం ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవాన్ని ప్రతియేటా అక్టోబర్ 5న నిర్వహిస్తున్నారు. అర్జెంటీనా దేశంలో సెప్టెంబర్ 11న, టర్కీదేశం నవంబర్ 24న, అల్జీరియా ఫిబ్రవరి 28వ తేదీన, ఆస్ట్రేలియా వారు అక్టోబర్ నెలలో వచ్చే చివరి శుక్రవారం, మన పొరుగు దేశమైన బంగ్లాదేశ్ అక్టోబర్ 4న, సెప్టెంబర్ 10న చైనావారు గురు పూజోత్సవాన్ని జరుపుకుంటూ ఉంటారు. ఎక్కువ దేశాలు అంటే పాకిస్థాన్‌తో సహా 20 దేశాలు సాధారణంగా అక్టోబర్ 5న ఈ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను జరుపుకోవడం గమనించవచ్చు.

ప్రస్తుత సమాజంలో ఉపాధ్యాయుని పాత్ర కత్తిమీద సాములా మారింది. అనేక పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత, మౌలిక వసతుల లేమి, విద్యార్థుల కొరత, అరకొర సౌకర్యాలు తిష్టవేసుకొని ఉన్నాయి. ప్రభుత్వాలు తలాతోక లేకుండా ఎప్పటికప్పుడు క్రొత్తక్రొత్త విధానాలను ప్రవేశపెడుతూ విద్యారంగాన్ని అస్తవ్యస్తం చేస్తున్నాయి. ఏ యేడాదికా యేడాది నూతన సిలబస్ అని, టైంటేబుల్ అని, వివిధ పథకాల పేరుతో పనులని, బోధనాసమయాన్ని వృథా చేస్తూ శిక్షణా తరగతులని అంటూ విద్యా సంవత్సరాన్ని సాఫీగా నడవనీయకుండా చేస్తున్నాయి. అయినా పనికి ఆటంకం లేకుండా వున్న సమయంలోనే విద్యార్థులకు విద్యా బుద్ధులు నేర్పుతూ ఉత్తమ ఫలితాలను సాధిస్తున్నారు.

**గురుశిష్య సంబంధాలు అక్కడక్కడా మసకబారుతున్నా మొత్తంగా విద్యావ్యవస్థలో ఉపాధ్యాయుల పాత్ర సముచితంగా ఉన్నది.** విద్యార్థులకు ఒక్కమాట. ఏ విద్యార్థి అయినా ఉన్నతస్థాయికి చేరాలంటే వారు గురువును, గురువు మాటను గౌరవించడం నేర్చుకోవాలి. అలాగే గురువులుకూడా శిష్యులను ప్రేమిస్తూ, వారిని మంచి విజ్ఞానవేత్తలుగా తీర్చిదిద్దడానికి కర్తవ్యమగ్నుడవ్వాలి. అప్పుడే గురుశిష్య బంధాలు బలపడతాయి. దేశ నిర్మాణానికి ఇప్పటినుంచే గట్టి పునాదులు పడతాయి. భవిష్యత్తులో ఉత్తమపౌరులుగా తయారయి దేశసేవకు, అన్ని రంగాల్లో దేశాభివృద్ధికి కంకణబద్ధులై సమాజంలో గౌరవ మర్యాదలను పొందుతారు. ఆత్మ విశ్వాసంతో తానెంచుకున్న వృత్తిలో అత్యున్నత స్థాయికి చేరగల్గుతారు. వారే తరువాత కాలంలో గురువులను గౌరవించి సత్కరించి తమ కృతజ్ఞతలు చాటుకుంటారు. ఈ ఉపాధ్యాయ దినోత్సవం ఒక వేడుకలా కాకుండా సమసమాజ నిర్మాణానికి తొలి మెట్టులా భావించి అంకితభావంతో పనిచేస్తామని ప్రతిజ్ఞ పూనాలి. అప్పుడే అది నిజమైన పండుగ అవుతుంది. ☯



# ఔరంగజేబు తన ఉపాధ్యాయునికి వ్రాసిన ఉత్తరం

ఏ దేశంలోనైనా ప్రజల భాషలో విద్య, పరిపాలనా ఉండాలి. ఇంగ్లీషువారి పరిపాలన లేకపోయినా నేడు మన దేశంలో ఇంగ్లీషు భాషావ్యామోహం పెరిగిపోయింది. సాంస్కృతిక సామ్రాజ్యవాదం ఇంగ్లీషుభాషపై ఈ వ్యామోహాన్ని పెంచి పోషిస్తోంది. ఇంగ్లీషు రాకపోతే సమాజంలో గౌరవమే వుండదన్న అభిప్రాయాన్ని ప్రజల్లో కల్పించింది. ఫలితంగా మాతృభాషలో విద్యాబోధన వెనకపట్టుపట్టింది. మాతృ భాషల అభివృద్ధి కుంటుపడింది. ప్రజల భాష-పాలకుల భాష మధ్య అఘాతం వుండగూడదన్న సూత్రం ఔరంగజేబు చక్రవర్తి తన ఉత్తరంలో వివరించాడు.

విల్ డ్యురంట్ అనే ప్రసిద్ధ చరిత్రకారుడు మొఘల్ ఆస్థాన విశేషాల గురించి రాస్తూ "చరిత్రలోని గొప్ప ఉత్తరాలలో ఒక ఉత్తరం - మొగల్ ఆస్థానంలో తనకొక మంచి ఉద్యోగం ఇప్పించమని కోరిన ఉపాధ్యాయునికి ఔరంగజేబు రాసిన సమాధానం - ద్వారా మనం ఉపాధ్యాయుల బాధ్యతను అర్థం చేసుకోవచ్చును" అని వ్యాఖ్యానించాడు. **ఔరంగజేబు రాసిన జవాబు ఈనాడు ప్రజలభాషకు ప్రాముఖ్యం ఇవ్వకుండా, విదేశీ భాషను నెత్తిమీద పెట్టుకుని గౌరవిస్తున్న వారందరి కళ్ళు తెరిపిస్తుందేమోనన్న ఆశతో ఈ క్రింద ఔరంగజేబు ఉత్తరాన్ని ఇస్తున్నాం.**

1. "అయ్యా! నా నుంచి మీరు ఏం ఆశిస్తున్నారు? ఒక ప్రముఖ ముస్లిం ప్రభువుగా నా ఆస్థానంలోకి మిమ్ములను స్వీకరించ వలసిందిగా మీరు అడగటంలో హేతుబద్ధత ఏమైనా వుందా? నాకు మీరు చదువు నేర్పవలసిన పద్ధతిలో నేర్పివుంటే, పై కోరిక న్యాయబద్ధంగానే వుండేది. మంచి విద్యను, బోధనను పొందిన విద్యార్థి తన గురువును తన తండ్రిని గౌరవించేంతగా గౌరవించాలి.
2. కాని మీరు నాకు నేర్పిందేమిటి? ముందుగా యూరప్ అంటే పోర్చుగల్ అనే చిన్న ద్వీపమనీ, ఆ దేశపు రాజే గొప్పవాడనీ, ఆయన తర్వాత స్థానం హాలెండ్ రాజుదనీ, అటు తర్వాత స్థానం ఇంగ్లండ్ రాజుదనీ నేర్పారు. ఫ్రాన్సు, స్పెయిన్ దేశపు రాజులు మన దేశంలోని చిన్నచిన్న రాజులవంటి వారనీ, హిందూస్థాన్ రాజులు వీరందరికంటే గొప్పవారనీ, ప్రపంచాన్నే జయించిన చక్రవర్తులనీ, హిందూస్థాన్ రాజుల పేర్లు వింటేనే పర్షియా, ఉజ్బెక్, తార్తర్, చైనా, పశ్చిమ చైనా, పెగు, మచ్చినా రాజులు గజగజ వణికిపోతుంటారని చెప్పారు. ఆహా! ఎంత ప్రశంసనీయమైన భూగోళశాస్త్రం నేర్పారండీ మీరు! దీనికి బదులుగా మీరు నాకు ప్రపంచంలో వున్న వివిధ దేశాల గురించీ, వాటి వైవిధ్యాల గురించీ నేర్పివుండాల్సింది. ఆయా దేశాల, రాజుల బలాబలాలూ, వారి యుద్ధ పద్ధతులూ, వారి ఆచారాలూ, వారి మతాలు, ప్రభుత్వ పద్ధతులూ, వారి ప్రయోజనాలూ, వారిచరిత్రా, వారి అభివృద్ధి, అభ్యుదయమూ, పతనమూ, ఏయే ప్రమాదాల వల్ల లేక తప్పిదాల వల్ల ఆయా సామ్రాజ్యాలలో, రాజ్యాలలో మహత్తరమైన మార్పులు, విప్లవాలు వచ్చాయో - ఇవన్నీ మీరు నాకు నేర్పించి వుండాల్సింది. మొగల్ సామ్రాజ్య సంస్థాపకులైన ప్రముఖుల గురించి మీ నుంచి నేను ఏమీ నేర్చుకోలేదు. వారి జీవిత చరిత్రలు మీరు నాకు బోధించలేదు. మహత్తర విజయాలు సాధించటానికి వారు అనుసరించిన విధానాలు, వాటి క్రమం గురించి మీరు నాకు నేర్పలేదు.
3. నేను అరేబియన్ భాషను చదివేట్లు, రాయగల్గేట్లు చేయాలని మీరు అనుకున్నారు. పది పన్నెండేళ్ల పాటు శ్రమిస్తేనేగాని పరిపూర్ణత సాధించలేని ఆ భాష నేర్పడానికి మీరు నా సమయ మెంతో వృధా చేశారు. మీ ఊహలో ఒక రాజు కొడుకు గొప్ప భాషావేత్త, వ్యాకరణ శాస్త్రవేత్త అయితే అదొక గొప్ప కాబోలు! తన మాతృభాషనూ, ప్రజల భాషను, పొరుగుభాషను నేర్చుకోకుండా ఇతర భాషలు, విదేశీ భాషలు నేర్చుకోవడమనేది గౌరవాన్నిస్తుంది కాబోలు! నిజానికి ఆ భాషలు అతనికి అవసరం లేదు. ఎన్నో బాధ్యతా యుతమైన విషయాలను పట్టించు కోవలసిన రాజవంశానికి చెందిన మాకు, బాల్య దశలో సమయమెంతో విలువైనది. మాకున్న పరిమిత సమయంలో వివిధ విషయాలు నేర్చుకోవడం అవసరం. సుదీర్ఘకాలం పాటు, విసుగు పుట్టించే విధంగా అరబ్బీ భాషను నేర్పడంలో మీరు నా సమయమెంతో వృధా చేశారు. ఆ అరబ్బీ భాషాభ్యసనం నా జీవితంలో ఒక విషాదకరమైన ఘట్టం. అది ఒక పనికిరాని కార్యక్రమం. ఎంతో అయిష్టతతో కొనసాగిన కార్యక్రమం అది. అది నా మేధస్సును మొద్దు బార్చింది కూడా. (పర్షియన్ అనాటి రాజభాష-అను)
4. సక్రమమైన దారిలో నడిచిన బాల్యదశ ఎన్నో ఆనందదాయక మైన జ్ఞాపకాలతో నిండి వుంటుందని, ఎన్నోవేల మంచి పద్ధ తులనూ, విషయాలనూ నేర్చుకునే శక్తి కలిగి వుంటుందనీ, వాటన్నింటి ప్రభావం మనిషి జీవితంపై వుంటుందనీ, మానసికంగా అతడు ఎన్నో ఉత్కృష్ట కార్యక్రమాలు చేపట్టగలడనీ మీకు తెలియదా! చట్టాలు, ప్రార్థనలు, శాస్త్రాలు ఇవన్నీ అరబిక్ భాషలో కాకుండా మన మాతృభాషలో నేర్చుకోకూడదా?
5. మీరు నా తండ్రి షాజహానుతో నాకు తత్త్వశాస్త్రాన్ని బోధిస్తానని చెప్పారు. నాకు బాగా జ్ఞాపకం వుంది. ఎన్నో యేళ్ళపాటు మనసును సంతృప్తిపరచలేని వివిధ విషయాలపై మీరు నాకు మిడిమిడి జ్ఞానాన్ని అందించారు. అదంతా మానవ సమాజానికి ఏ మాత్రం ఉపయోగపడని ఊహాత్మకమైన పనికిరాని భావనలే. వాటిని అర్థం చేసుకోవడం చాలా కష్టం. మరచిపోవడం చాలా తేలిక.



**జి. అమ్మతల్లి**

తూర్పుగోదావరి జిల్లా

# అమ్మలాంటి టీచరు

ఒకరకంగా టీచర్లు అదృష్టవంతులు. ఎందుకంటే వారు నిరంతరం కల్లాకపటం తెలియని చిన్నారుల మధ్య ఉంటారు. వారి నవ్వుముఖాలు చూస్తూ, అమాయకపు మాటలు వింటూ తమను తాము సజీవంగా ఉంచుకోడానికీ, జీవితాన్ని ఆనందంగా గడపడానికీ అవకాశం ఉంటుంది. అయితే టీచర్‌కు పిల్లల్ని ప్రేమించే సుగుణం ఉండాలి. పిల్లల్ని ప్రేమించే టీచర్ని పిల్లలూ ప్రేమిస్తారు. జీవితాంతం గుర్తుంచుకొంటారు. అందరిచేత ప్రశంసలందుకుంటారు. అలాంటి ఒక టీచరు అమ్మతల్లి!



అమ్మతల్లి కాకరాపల్లి ప్రాథమిక పాఠశాలలో టీచర్. కాకరాపల్లి తూర్పుగోదావరి జిల్లా కోటనందూరు మండలంలో ఉంది. అమ్మతల్లి నిజంగానే తన పేరును సార్థకంచేసుకొన్నది.

ఒకరోజు ఒక తల్లి కదలలేని, సరిగ్గా మాట్లాడలేని మాంసం ముద్ద లాంటి బిడ్డను బడివాకిట్లో వదిలి వెళ్ళింది. చాలాసేపు ఎవరూ పట్టించు కోలేదు. ఎండలో, దుమ్ములో దిక్కులేకుండా పడి ఉన్నాడు. ఎందుకంటే ఆ బిడ్డ నడిచి క్లాసురూంలోకి వెళ్ళలేడు. కనీసం పాకలేడు. ఆ స్కూల్లో అమ్మతల్లి పనిచేస్తున్నది.

అమ్మతల్లి ఆ బిడ్డను చూసింది. జాలిపడ్డది. తీసుకొనివచ్చి తన కుర్చీ పక్కన కుర్చీవేసి కూర్చుండబెట్టింది. ఆ బిడ్డది కూర్చోడానికి కూడా సాధ్యంగాని అంగవైకల్యం. కుర్చీలోనే వెల్లికిలా జారిగిలాపడుకొన్నాడు. తలదువ్వింది ధైర్యం చెప్పింది. తల్లిదండ్రులను పిలిపించి పిల్లవాడిని శ్రద్ధగా చూసుకోవాలని చెప్పింది. "మేము పేదవాళ్ళం వీడిని మేం ఎలా చూసుకోవాలో ఏమీ పాలుపోవడం లేదు. అయినా వీడికి ఏం నేర్పగలం. వీడి అన్నయ్య, అక్కయ్యలను చదివించుకోడానికే నానాపాట్లు పడుతున్నాం".

అమ్మతల్లి ఆ బిడ్డను తానే శ్రద్ధగా చూసుకోవాలనుకొన్నది. గోడకు సాగిల కూర్చోబెట్టింది. జారిపోతున్నాడు. గోతాము పట్టలు ఒత్తుచేసి కూర్చోబెట్టింది. ఏమీ పట్టుకోలేని స్థితిలో వున్న పిల్లవాడికి చాక్లెట్, స్పూన్, బలపం వరుసగా పట్టుకోవడం నేర్పింది. తనకుతాను పాక్కొంటూ కదలగలుగుతున్నాడు. మండల కేంద్రానికి తీసుకొనివెళ్ళి "ఫిజియోథెరఫీ స్పీచ్ థెరఫీ" వైద్యం చేయించింది. మెల్లమెల్లగా బిడ్డలో మార్పుకనపడ సాగింది. క్లాస్ క్లాస్‌కు చదువులో మెరుగుదల సాధించాడు. ఇప్పుడు అభినయ గీతాలు చెప్పగలడు. అన్నం స్వంతంగా తినగలడు. పదాలు రాయగల్గడం ఇప్పుడు ఆయన క్లాస్ లీడరు.

ఇది ఏడేళ్ళనాడు మొదలైన సంగతి. ఆ పిల్లవాడి పేరు మధు. మధు ప్రస్తుతం 8వ తరగతి చదువుతున్నాడు.

మరో సంగతి ఏమిటంటే అమ్మతల్లి ఈ ఒక్క పిల్లవాడినేగాదు ఇలాంటి అంగవైకల్యంగల విద్యార్థులకు ఆర్థిక సహాయం చేస్తూ వారి చదువులు కొనసాగడానికి సహాయపడుతూ ఉంది. ప్రస్తుతం అమ్మతల్లి గారు తుని మండలం ఆర్‌కె పురం ప్రాథమిక పాఠశాలలో పని చేస్తున్నారు. అమ్మతల్లిగారికి ఐక్యఉపాధ్యాయ పత్రిక అభినందనలు తెలియజేస్తున్నది. ☯

6. ఆ రకమైన తత్త్వశాస్త్ర విద్య ఎంతకాలం నేర్పారో చెప్పలేను. తెలివిగలవారిని కూడా ఆశ్చర్యపరచి గందరగోళపరచే అనాగరికమైన, వికృతమైన పదసముదాయం మాత్రమే మీరు నేర్పినదానిలో ప్రస్తుతం గుర్తున్నాయి. మీలాంటి అజ్ఞానాహంకారం గలవారు, తమ దుర్గుణాలను కప్పిపుచ్చుకోవడానికి అలాంటి పదాలను సృష్టించి వుంటారు. ఆ పదాల పటాటోపం చూసి మీకు ఎంతో తెలుసు, మీరు సర్వజ్ఞులు అని మేము భ్రమించాలి. ఆ అర్థంగాని అస్పష్టమైన, మార్మిక పదాల వెనుక ఎంతో అద్భుతమైన అర్థం నిగూఢంగా ఉందనీ, అది మీలాంటి పండితులకే అర్థమౌతుందనీ మేము భావించాలి!
7. నిజానికి మీరు నన్ను హేతుబద్ధ ఆలోచనగలవానిగా తీర్చిదిద్దివుంటే హేతువుతో తప్ప మరేదానితోనూ సంతృప్తి పడనివానిగా రూపుదిద్దివుంటే, అదృష్ట దురదృష్టాల దాడులకు లోనుగాకుండా వీటికతీతంగా వుండటానికి అనువైన సూత్రాలను నాకు నేర్పివుంటే, నన్ను ఒక స్థితప్రజ్ఞునిగా తయారు చేసి వుంటే, సంపదకు పొంగిపోయేవానిగానూ కష్టాలకు కృంగిపోయేవానిగానూ కాకుండా తయారుచేసి వుంటే, మన జీవితం గురించి జ్ఞానం నాకిచ్చి వుంటే, అసలు విషయాలకు సంబంధించిన ప్రాథమిక సూత్రాలు చెప్పివుంటే, ఈ విశ్వం యొక్క ఔన్నత్యం గురించి నా మనసులో ఒక భావన నింపడంలో సహాయపడి వుంటే, ఈ విశ్వంలో వున్న ఒక క్రమం, ఒక క్రమబద్ధ గమనం గురించి చెప్పివుంటే– ఇటువంటి విషయాలతో కూడిన తత్త్వశాస్త్రంతో నన్నునింపి వుంటే – నేను అలెగ్జాండర్ తన గురువైన అరిస్టాటిల్ పట్ల చూపిన ఆదరణ మీ పట్ల చూపించేవాడిని, అంతకంటే ఎక్కువగా మీకు సహాయం చేసి వుండేవాడిని.
8. మీరు నన్ను అనవసర పొగడ్తలతో ముంచెత్తకుండా రాజుగా నేర్చుకోవాల్సిన ముఖ్యమైన విషయాలను నేర్పి వుండాల్సింది. ఒక పరిపాలకునికి ప్రజలపట్ల గల బాధ్యతలనూ, ప్రజలకు పాలకుని పట్ల గల బాధ్యతల గురించి అవగాహన నాకు నేర్పి వుండాల్సింది. ఏదో ఒక రోజు నా సోదరులతో యుద్ధం చేయడానికి కత్తి ఉపయోగించాల్సి వస్తుందని ఊహించి, ఒక పట్టణాన్ని ఎలా ముట్టడించాలి, చెల్లాచెదురయిన సైన్యాన్ని ఎలా అదుపులోకి తెచ్చుకోవాలి అన్న విషయాలు నేర్పించాల్సింది. అయితే ఇవన్నీ నేను ఇతరుల నుండి ఆ తరువాత నేర్చుకున్నాను. మీ వద్దకాదు.
9. కనుక మీరు ఇప్పుడు ఉంటున్న గ్రామానికే వెళ్ళిపోండి. మీకు నేను ఎటువంటి సహాయమూ చేయను. మీరు ఎవరో, ఏమిటో ప్రజలకు తెలియకుండా ఒక సాధారణ పౌరునిగా ఎప్పటి లాగానే జీవించండి".

**(తన విద్యార్థి ఇచ్చిన ఈ ఆజ్ఞను ఆ ఉపాధ్యాయుడు పాటించాడో లేదో తెలియదు. ఔరంగజేబు రాసిన ఉత్తరం అందుకున్న వానిగా మాత్రమే కీర్తిని గడించాడాయన)**

**– అనువాదం:కొత్తపల్లి రవిబాబు**

# CPS సమస్యలు - పరిష్కారాలు

## ఒక అవగాహన

కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకం వర్తించే ఉపాధ్యాయులు, ఉద్యోగులు దీర్ఘకాలంగా పలు సమస్యలు ఎదుర్కొంటున్నారు. **CPS** ఉపాధ్యాయుల ఖాతాల్లో జమలు సక్రమంగా నమోదు కాకపోవడం, జమలు మొత్తము తెలియకపోవడం, ఉప సంహరణ తదితర సమస్యలతో ఆందోళనకు గురి అవుతున్నారు. ఈ నేపథ్యంలో కాంట్రిబ్యూటరీ పెన్షన్‌కు సంబంధించిన పలు అంశాలు, సమస్యలు, వాటి పరిష్కారాలు గురించి అవగాహన చేసుకుందాము.

పెన్షన్ సంస్కరణల్లో భాగంగా కేంద్ర ప్రభుత్వం 2004 జనవరి 1 నుండి కేంద్ర ప్రభుత్వ శాఖల్లోను, రాష్ట్ర ప్రభుత్వం 2004 సెప్టెంబర్ 1 నుండి రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లోను కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (CPS)ను అమలులోకి తెచ్చాయి. ఈ పథకాన్ని పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ (PFRDA) దేశవ్యాప్తంగా అమలు చేస్తుంది. పథకానికి సంబంధించిన రికార్డుల నిర్వహణ నేషనల్ సెక్యూరిటీ డిపాజిటరీ లిమిటెడ్ (NSDL) చేబడుతున్నది. జిఓ ఎంఎస్ నం.655, తేది.22.09.2004 ఉత్తర్వుల ప్రకారం సెప్టెంబర్ 1, 2004 తర్వాత విధులలో చేరిన ప్రతి ఉపాధ్యాయుడు, ఉద్యోగికి తొలుత సిపిఎస్ ఇండెక్స్ నంబర్లు కేటాయించబడ్డాయి. తదుపరి పర్మినెంట్ రిటైర్మెంట్ అకౌంట్ నంబర్ (PRAN) పొందాలన్న ఆదేశాలు ట్రెజరీ సంచాలకులు జారీ చేశారు. సెప్టెంబర్ 1, 2004 తదుపరి విధులలో చేరిన ప్రతి ఉపాధ్యాయుడు తన బేసిక్ పే, డిఏలలో 10% సిపిఎస్ చందాగా ప్రతినెలా విధిగా చెల్లించాలి. మ్యాచింగ్ గ్రాంట్‌గా అంతే మొత్తమును రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెలా ఉద్యోగి ఖాతాకు జమ చేస్తుంది.



**యస్.కుమార్ రాజా**
ఐక్య ఉపాధ్యాయ సంపాదకవర్గ సభ్యులు

**ప్రాన్ నంబర్ పొందడము:**

ప్రాన్ నంబర్ పొందుటకు ఉపాధ్యాయులు ఫారమ్ 'ఎస్-1'లో తమ దరఖాస్తులను మూడు కాపీలు తమ డ్రాయింగ్ అధికారులకు అందచేయాలి. దరఖాస్తులోని 5 సెక్షన్‌లలో వివరాలు తప్పనిసరిగా పూర్తి చేయాలి. సెక్షన్ 'డి'లో పేర్కొన్న మూడు పథకాల్లో ఒకదానిని ఎంచుకొనడము మాత్రము తప్పనిసరికాదు. ఎటువంటి పథకాన్ని ఎంచుకొనకపోయినా అటువంటి పథకాన్ని డిఫాల్ట్ పథకంగా పరిగణించి 80% పెన్షన్ ఫండ్‌కు, 20% ఈక్విటి ఫండ్‌కు తరలిస్తారు. డ్రాయింగ్ అధికారులు 'ఫారమ్ ఎస్-5'లో తమ కార్యాలయ/పాఠశాలలోని సిపిఎస్ ఉపాధ్యాయుల వివరాలు పూర్తి చేసి ఉద్యోగి/ఉపాధ్యాయుల దరఖాస్తులను జతపరచి, రెండు సెట్ల కవరింగ్ లెటరుతో సంబంధిత ట్రెజరీ అధికారి వారి ద్వారా 'సెంట్రల్ రికార్డు కీపింగ్ ఏజెన్సీ (సిఆర్ఏ), ఎన్ఎస్‌డిఎల్ హైదరాబాద్ లేదా విశాఖపట్నంలో గల 'కార్వే కన్సల్టెంట్ ప్రైవేట్ లిమిటెడ్' సంస్థకు ప్రాన్ నంబరు పొందడానికి పంపవలసి ఉంటుంది. ప్రాన్ నంబర్ జనరేట్ అయిన విషయము దరఖాస్తుదారుని మొబైల్ నంబర్ లేదా ఇ-మెయిల్‌కు ఎస్ఎంఎస్ పంపబడుతుంది. దరఖాస్తుదారుడు తన ప్రాన్ దరఖాస్తు యొక్క స్టేటస్ www.npscra. nsdl.co.in వెబ్‌సైట్‌లో గల Track the status of PRAN Card పై క్లిక్‌చేసి తెలుసుకొనవచ్చును.

**ప్రాన్ కిట్ :**

ప్రాన్ నంబరుకై దరఖాస్తు చేసిన 30 రోజులులోగా ప్రాన్ కిట్ దరఖాస్తుదారునికి పోస్టు ద్వారా పంపబడుతుంది. ప్రాన్ కిట్ నందు 'ప్రాన్ కార్డు, చందారుని వివరాలు, సమాచారంతో కూడిన బుక్‌లెట్, టి-పిన్ మరియు ఐ-పిన్ నంబర్లు' ఉంటాయి. ఐ-పిన్ నంబరు ఉపయోగించి చందాదారుడు ఆన్‌లైన్‌లో తన అకౌంట్‌లో గల మొత్తమును చూడవచ్చును. మరియు తన ఖాతాకు సంబంధించిన ఫిర్యాదు చేయవచ్చును. టి-పిన్ నంబర్ ఉపయోగించి సెంట్రల్ రికార్డు కీపింగ్ ఏజెన్సీ (సిఆర్ఏ) వారితో హెల్ప్‌లైన్ నంబర్ 1800222080కు కాల్‌చేసి మాట్లాడవచ్చును.

**ఎకౌంట్ చూసుకొనే విధానము :**

చందాదారుడు ఆన్‌లైన్‌లో తన ఖాతాలో గల నగదు జమలను ఎప్పటికప్పుడు సరిచూచుకొనవచ్చును. ఇందుకు www.cra-nsdl.com వెబ్‌సైట్‌ను సందర్శించాలి. ఈ వెబ్‌సైట్ ఓపెన్‌చేసిన వెంటనే NSDL సెంట్రల్ రికార్డు కీపింగ్ ఏజెన్సీ పేజీ కనపడుతుంది. ఈ పేజీలో సబ్‌స్క్రైబర్, నోడల్ ఆఫీసర్స్‌కు చెందిన రెండు డైలాగ్ బాక్సులు కనిపిస్తాయి.

సబ్‌స్క్రైబర్స్ డైలాగ్ బాక్స్‌లో చందాదారుని యూజర్ ఐడి అంటే ప్రాన్ నంబర్ టైప్ చేయాలి. పాస్‌వర్డ్ అంటే ఐ-పిన్ టైప్ చేయాలి. ఐ-పిన్ మీ వద్ద లేకుంటే ఫర్‌గాట్ పాస్‌వర్డ్‌పై క్లిక్ చేసి వచ్చిన పేజీలో ఇన్‌స్టంట్ రిసెట్ ఐ-పిన్ సెలక్ట్‌చేసి వచ్చిన వివరాలు పూర్తిచేసి క్లిక్‌చేస్తే చందాదారుని మొబైల్‌కు ఐ-పిన్ మెసేజ్ ద్వారా వస్తుంది.

యూజర్ ఐడి, పాస్‌వర్డ్ టైప్‌చేసి సబ్‌మిట్‌పై క్లిక్ చేస్తే చందాదారుని ఎకౌంట్ వివరాలు తెలిపే పేజీ ఓపెన్ అవుతుంది. ఈ పేజీలో చందాదారుని హోల్డింగ్ స్టాటస్, అకౌంట్ డిటెయిల్స్, ట్రాన్సాక్షన్ స్టేట్‌మెంట్, ఎగ్జిట్ విత్‌డ్రాయల్ రిక్వెస్ట్ వంటి బాక్సులు కన్పిస్తాయి. వాటిపై క్లిక్‌చేసి కావలసిన వివరాలు డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. ఒకసారి ఐ-పిన్ ద్వారా ఓపెన్‌చేసి తర్వాత కావాలనుకుంటే పాస్‌వర్డ్ మార్చుకోవచ్చు.

**మిస్సింగ్ క్రెడిట్స్ :**

సిపిఎస్ ఉపాధ్యాయుల / ఉద్యోగుల చందాలు సంబంధిత పిఏఓలు అనగా సబ్‌ట్రెజరీ అధికారులు ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేయవలసి వుంటుంది. లేనిచో చందాదారుల ట్రాన్సాక్షన్ స్టేట్‌మెంట్ నందు జమలు నమోదుకావు. మిస్సింగ్ క్రెడిట్స్ ఉన్న చందాదారులు సిపిఎస్ అకౌంట్ వివరాలు అనెగ్జర్-1లో గల ప్రొఫార్మా పూర్తిచేసి వారి డిడిఓల ద్వారా సబ్‌ట్రెజరీ అధికారులకు అందజేయాలి. సబ్‌ట్రెజరీ అధికారులు వారి అకౌంట్ వివరాలను అప్‌డేట్ చేయాలి. ఇది ట్రెజరీల పరిధిలోని సమస్య. జిల్లా శాఖల సహకారంతో పరిష్కారం అవుతాయి.

**ప్రాన్‌కార్డు మిస్సింగ్ :**

ప్రాన్ కార్డు పోగొట్టుకొన్న ఉపాధ్యాయులు www.npscra. nsdl.co.in వెబ్‌సైట్ లాగిన్ అయి ఇ-ప్రాన్ ద్వారా ప్రాన్‌కార్డు డౌన్ లోడ్ చేసుకొనవచ్చును.

**ఉపసంహరణ (విత్‌డ్రాయల్) విధానము :**

నూతన పెన్షన్ విధానంలో చందాదారులు తమ ఖాతాలో జమలను ఉపసంహరణ (విత్‌డ్రా) చేసుకొను మార్గదర్శకాలను తెలియజేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జిఓ ఎంఎస్ నం.62; తేది.07.03.2014 ఉత్తర్వులు విడుదల చేసింది. ఈ ఉత్తర్వులలోని అనెగ్జరు-1 మరియు అనెగ్జరు-2లో తెలిపిన మార్గదర్శకాల ద్వారా తమ ఖాతాలోని జమలను పొంద వచ్చును.

**నూతన పెన్షన్ పథకము ప్రకారము విత్‌డ్రాయల్ మార్గదర్శకాలు (అనెగ్జర్-1) :**

1. ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు నూతన పెన్షన్ పథకము క్రింద తమ ఖాతాలోని జమలను మూడు సందర్భాలలో విత్‌డ్రాయల్ చేసుకొనుటకు అవకాశమున్నది.

ఎ) **ఉద్యోగి పదవీ విరమణ సందర్భంలో:** ఉద్యోగి పదవీ విరమణ చేసినప్పుడు నెలసరి పెన్షన్ పొందుటకు కనీసము 40% పెన్షన్ ఫండ్ జమలు యాన్యుటి బాండ్స్, కొనుగోలుకు వినియోగించ వలసి వుంటుంది. మిగిలిన 60% జమలు పూర్తి మొత్తముగా చెల్లిస్తారు. లేదా చందాదారుడు ఎంపిక చేసుకున్న వివిధ చెల్లింపు పథకాల ద్వారా చెల్లిస్తారు. ఇందుకై పదవీ విరమణ పొందే ఉద్యోగులు సంబంధిత డ్రాయింగ్ అధికారి మరియు ట్రెజరీ అధికారి ద్వారా దరఖాస్తు చేయాలి. దీనికై Form 101- GS (Withdrawal Form for claim of Accumulated Pension wealth on Super-annuation మరియు Form 101-GS-N (Single Nomini) లేదా Form 101-GS-N1 (Multiple Nomini) ఫారములు వినియోగించాలి.

బి) **ఉద్యోగి మరణించిన సందర్భంలో :** ఉద్యోగి సర్వీసులో ఉండగ మరణించిన సందర్భంలో అతని వారసులకు 100% ఎక్యుములేటెడ్ పెన్షన్ మొత్తమును చెల్లిస్తారు. ఇందుకై ఉద్యోగి వారసులు Form 103- GD (Withdrawal of Accumulated Pension wealth by claiment due to Death of Subscriber) ను తగిన ధృవపత్రము జతపరచి సంబంధిత డ్రాయింగ్ అధికారి మరియు ట్రెజరర్ అధికారి ద్వారా దరఖాస్తు చేయాలి.

సి) **పదవీ విరమణకు ముందే పథకము నుండి నిష్క్రమించు సందర్భంలో** ఉద్యోగి తన పదవీ విరమణకు ముందే పథకం నుండి నిష్క్రమించ దలచిన పెన్షన్ ఫండ్ జమలల్లో కనీసం 80% యాన్యుటి బాండ్స్ కొనుగోలుకు వినియోగించ వలసి వుంటుంది. మిగిలిన 20% జమలు పూర్తి మొత్తము చెల్లిస్తారు. లేదా చందాదారుడు ఎంపిక చేసుకున్న వివిధ చెల్లింపు పథకాల ద్వారా చెల్లిస్తారు. ఇందుకై Form 102- GP (Withdrawal Form for claim of Accumulated Pension wealth for exiting before the age of normal superannuation for Government Employees) మరియు Form 102-GP-N (Single Nomini) లేదా Form 401-AN (Multiple Nomini) ఫారములు వినియోగించాలి.

2. పదవీ విరమణ అనంతరం చెల్లించదగు మొత్తములో 40% గాని లేదా పదవీ విరమణకు ముందు నిష్క్రమించుటకు చెల్లించుదగు 20%గా, జమలు 70 సం॥లు వయస్సు వచ్చు వరకు పెన్షన్ ఫండ్ పథకాలలో పెట్టుబడి పెట్టుటకు చందాదారులకు అవకాశం ఉంది. 70 సం॥ల వయస్సు నిండిన వెంటనే చందాదారుని బ్యాంకు ఖాతాకు జమలు మొత్తము చెల్లించబడతాయి.

3. చందాదారుని పదవీ విరమణ తేదీ నాటికి అతని ఖాతాలో రెండు లక్షలు లేదా అంతకంటే తక్కువ మొత్తము నిల్వ ఉన్నట్లయితే సదరు మొత్తమును నగదుగా చెల్లిస్తారు. ఇందుకై ఫారమ్ 101-జిఎస్‌ను పూర్తి చేసి, ప్రత్యేక వినతి పత్రము జతపరచి పంపాలి.

4. పదవీ విరమణ సందర్భంలో కనీసం 40% జమలు యాన్యుటి బాండ్స్ కొనుగోలుకు వినియోగించవలసి వుంటుంది. ఇందుకు పిఎఫ్‌ఆర్‌డిఏ నిర్దేశించిన 7 సంస్థలలో ఒక దానిని ఎంపిక చేసుకోవలసి ఉంటుంది. అవి (ఎ) లైఫ్ ఇన్స్యూరెన్స్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా (బి) ఎస్‌బిఐ లైఫ్ (సి) ICICI ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్స్యూరెన్స్ (డి) హెచ్‌డిఎఫ్‌సి లైఫ్ ఇన్స్యూరెన్స్ (ఇ) బజాజ్ అలియన్జ్ లైఫ్ ఇన్స్యూరెన్స్ (ఎఫ్) రిలయన్స్ లైఫ్ ఇన్స్యూరెన్స్ (జి) స్టార్ యూనియన్ డామ్ ఇచి లైఫ్ ఇన్స్యూరెన్స్ సంస్థలు.

5. చందాదారులు పైన తెలిపిన మూడు సందర్భములలో తగిన దరఖాస్తు ఫారమును భర్తీ చేసి, సంబంధిత ధృవపత్రములు జతపరచి, తన డ్రాయింగ్ అధికారి మరియు ట్రెజరీ అధికారి ద్వారా 'సెంట్రల్ రికార్డు కీపింగ్ ఎజెన్సీ' (సిఆర్ఏ), ముంబాయికి పంపాలి. సిఆర్ఏ వారు సంబంధిత దరఖాస్తులను పరిశీలించి చెల్లించదగు మొత్తములను చందాదారుల బ్యాంక్ ఖాతాకు జమ చేస్తారు.

**సిఆర్ఏకు విత్‌డ్రాయల్ దరఖాస్తు పంపుటకు మార్గదర్శకాలు (అనెగ్జర్ -2) :**

చందాదారులు తమ ఉపసంహరణ (విత్‌డ్రాయల్) దరఖాస్తులను నిర్దేశించిన ఫారములలో బ్లాక్ ఇంక్ పెన్‌తో దిద్దుడు, కొట్టివేతలు లేని విధంగా పూర్తి చేసి సంబంధిత డ్రాయింగ్ అధికారి మరియు ట్రెజరీ అధికారి ద్వారా సెంట్రల్ రికార్డు కీపింగ్ ఏజెన్సీకి పంపాలి. దరఖాస్తులో విధిగా పూరించవలసిన గడులు (మాండేటరీ సెల్స్) తగిన సమాచారంతో పూరించాలి. చందాదారుని ప్రాన్ నిలిపివేయబడని స్థితిలో వుండాలి. చందాదారుని చివరి నెల వేతనము నుండి తగ్గింపులు విధిగా డ్రాయింగ్ అధికారి మరియు ట్రెజరీ అధికారిచే చేయబడి ఉండాలి.

చందాదారుల పథక విత్‌డ్రాయల్ దరఖాస్తులను సంబంధిత డ్రాయింగ్ అధికారి పైన పేర్కొన్న మార్గదర్శకాల మేరకు సరిగా ఉన్నదీ లేనిది పరిశీలించి సంబంధిత ట్రెజరీ అధికారికి పంపాలి. ట్రెజరీ అధికారి దరఖాస్తును పిఎఫ్‌ఆర్‌డిఏ చెక్‌లిస్టు ఆధారంగా పరిశీలించి ధృవీకరించుకొని కవరింగ్ లెటర్‌తో 'సెంట్రల్ రికార్డు కీపింగ్ ఏజెన్సీ ఎన్‌ఎస్‌డిఎల్ ఈ గవర్ననెన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్, ముంబాయి-13 చిరునామాకు పంపాలి. www.cra-nsdl.comకు లాగిన్ అయి ఆన్‌లైన్ రిక్వెస్టు ద్వారా కూడా పంపవచ్చును.

**లోన్సు :**

పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ డెవలప్‌మెంట్ అథారిటి బిల్ చాప్టర్-3 మరియు సెక్షన్-4 ప్రకారము ఖాతా 25% వరకు Part with drawl పొందవచ్చని పేర్కొని ఉంది. కాని ప్రభుత్వ ఉత్తర్వులు రావలసి ఉంది.

**రిజిస్ట్రేషన్ ఫారములు :**

| | | |
|---|---|---|
| Form CSRF 1 | : | చందాదారుని రిజిస్ట్రేషన్ |
| Annexure II | : | అడిషనల్ రిక్వెస్ట్ వివరాలు |
| Annexure III | : | అడిషనల్ నామినేషన్ వివరాలు |
| Form S1 | : | చందాదారుని దరఖాస్తు |

Form S5 : డిడిఓ కవరింగ్ లెటర్
చందాదారుని రిజిస్ట్రేషన్ కొరకు
Form S6 : డిటిఓ కవరింగ్ లెటర్
చందాదారుని రిజిస్ట్రేషన్ కొరకు
Form N3 : డిడిఓ రిజిస్ట్రేషన్ కొరకు
Form N4 : డిటిఓ కవరింగ్ లెటర్
డిడిఓ రిజిస్ట్రేషన్ కొరకు

**చందాదారుని వివరాల మాడిఫికేషన్ ఫారములు :**

Form S2 : చందాదారుని వివరాల మార్పు
Form S7 : చందాదారుని ఫోటో మరియు సంతకం మార్పు
Form S8 : చందాదారుని ఫోటో మరియు సంతకం మార్పుకై
డిడిఓ కవరింగ్ లెటర్
Annexure G 1 : చందాదారుని ఫిర్యాదు దరఖాస్తు

**విత్‌డ్రాయల్ ఫారములు :**

Form 101 -GS : రిటైర్మెంట్ తదుపరి దరఖాస్తు
Form 102 -GP : రిటైర్మెంట్ ముందు దరఖాస్తు
Form 103 -GD : ఉద్యోగి మరణించిన సందర్భంలో

(పైన ఫారములు www.npscra.nsdl.co.in వెబ్‌సైట్‌లో స్టేట్ గవర్నమెంట్ పేజీలో ఫారములు పై క్లిక్ చేసి పొందగలరు.)

**ఫిర్యాదులు :**

సిపిఎస్ ఖాతాదారులు తమ అకౌంట్స్‌కు సంబంధించిన ప్రాన్‌కార్డు రాకపోవడం, ఐ-పిన్, టి-పిన్‌లను తిరిగి పొందుటం, ఖాతాదారుల వివరాలను మార్పు చేయడం, ఖాతాదారుల వివరాలు అప్‌డేట్ కాకపోవడం, ఖాతాదారుల చందాలు అప్‌డేట్ చేయడంలో ఆలస్యం మరియు అప్‌డేట్ చేయకపోవడం, ట్రాన్సాక్షన్ స్టేటమెంట్ తదితర సమస్యల పరిష్కారంకై తొలుత సంబంధిత ఎస్‌టిఓ / డిటిఓలకు డిడిఓల ద్వారా ఫిర్యాదు చేయవచ్చు. వీటి ఆధారంగా ఎస్‌టిఓ / డిటిఓలు ఖాతాదారుల ఫిర్యాదులను సిఆర్‌ఏకు పంపుతారు. ఖాతా దారులు కూడా నేరుగా తమ ఫిర్యాదులను టి-పిన్ ఉపయోగించి సిఆర్‌ఏ హెల్ప్‌లైన్ నంబర్ 1800222080కు డయల్‌చేసి రిజిస్టర్ చేసుకొనవచ్చును. లేదా ఐ-పిన్ ద్వారా సిఆర్‌ఏ వెబ్‌సైట్‌లో లాగిన్ అయి ఫిర్యాదు చేయవచ్చును.

గుర్రం జాషువా జయంతి సెప్టెంబర్ 28 సందర్భంగా



**కవిత** **అనాథ**

– గుర్రం జాషువా

"ఎవడారగించు నమృత భోజనంబున
గలిసెనో యీ లేమ గంజిబువ్వ
ఎవడు వాసము సేయు శృంగార సౌధాన
మునిగెనో యిన్నారి పూరిగుడిసె
ఎవని దేహము మీది ధవళాంబరములలో
బొసగెనో యిన్నాతి ముదక పంచె
ఎవడు దేహము సేర్చు మృదు తల్పములలోన
నక్కెనో యీయమ్మ కుక్కిపడక
వసుధపై నున్న భోగ సర్వస్వమునకు
స్వామిత వహించి మనుజుండు ప్రభవమందు
నెవడపహరించె నేమయ్యె నీమె సుఖము
కలుష మెఱుగని దీని కొడుకుల సుఖంబు?"

(జాషువా 1932లో రాసిన అసమగ్రకావ్యం "అనాథ" నుండి ... ఈ కవిత 1930నాటి సంక్షోభ దశాబ్దానికి అద్దం పడుతుంది. అందరూ సమానంగా అనుభవించాల్సిన ఆర్థిక వనరులు ఏ కొద్దిమందికో పరిమితమయ్యే విధానం మీద నిరసన ప్రకటించాడు.)

## సిపిఎస్ ఎందుకు వచ్చింది? మనమేం చేయాలి??

సిపిఎస్ పథకం 2001-02 కేంద్రబడ్జెట్‌లో జాతీయ పెన్షన్ పథకం NPS పేరుతో భారత ప్రభుత్వం చేపట్టిన పెన్షన్ సంస్కరణల్లో భాగంగా వచ్చింది. అధికారంలో ఉన్నవారు ప్రపంచ బ్యాంక్‌కి యిచ్చిన హామీల్లో పెన్షన్ రద్దు ఒకటి. అందులో భాగంగా "PFRDA Bill" తొలిసారిగా ఎన్‌డిఏ (బిజెపి) ప్రభుత్వం పార్లమెంట్ ముందుకు తెచ్చింది. ఆ తర్వాత 2005లో యుపిఏ-1 ప్రభుత్వం ప్రవేశ పెట్టింది. ఈ బిల్లును పార్లమెంట్‌లో వామపక్షాలు తప్ప మిగిలిన అన్ని పార్టీలు మద్దతు తెలిపాయి. బెంగాల్, త్రిపుర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయలేదు. కేరళలో 2006లో ఎల్‌డిఎఫ్ అధికారంలోకి వచ్చి పెన్షన్ సంస్కరణలని రద్దు చేసింది. ఆంధ్రప్రదేశ్‌లో 01.09.2004 నుండి ఆనాటి ప్రభుత్వం అమలు చేసింది. ఫలితంగా సెప్టెంబర్ 1, 2004 తర్వాత సర్వీసులో చేరిన వారికి పాత పెన్షన్ రద్దయి సిపిఎస్ వచ్చింది. దీన్ని వ్యతిరేకిస్తూ దేశవ్యాపితంగా ఆందోళనలు జరిగాయి. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘాలు అఖిలభారత సమ్మెలు చేశాయి. ఈ చట్టం పార్లమెంట్‌లో మార్పు చేయాలి. లేదా ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు అసెంబ్లీలో ఆమోదించాలి. మన రాష్ట్రంలో అధికారంలో ఉన్న అన్ని పార్టీలు "PFRDA Bill"ను పార్లమెంట్‌లో సమర్థించినవే. కేంద్రంలో అధికార, ప్రతిపక్ష పార్టీలు అటు, ఇటుగా మారినప్పటికి ఇదే విధానాలు మరింత స్పీడుగా అమలు చేస్తున్నాయి. "PFRDA Bill" పరిశీలిస్తే ఇప్పుడు పెన్షన్ పొందుతారనుకునే వారికి సైతం పెన్షన్ రద్దు అయ్యే ప్రమాదం ఉంది. ఇది రాజకీయ నిర్ణయం. దేశవ్యాపితంగా పోరాడి మన పెన్షన్ సాధించుకోవాలి. అందుకోసం చేసే పోరాటాల్లో భాగస్వాములం కావాలి.

కాని ఎన్నికలువస్తే మనం ఇవన్నీ ఆలోచించం. మన జీవితాల్ని, విధానాలని తారుమారుచేసే పార్టీలు ఓట్లకోసం వస్తే వారినే సమర్థిస్తాం. లేదా ఎన్నికలతో మనకేం పనిలే అనుకొని దూరంగా ఉంటాం. ఫలితాలతో మనకు సంబంధంలేదు. నిర్ణయాలు మాత్రం మనల్ని శాసిస్తాయి. హక్కుల్ని కాలరాస్తున్న వారిని ద్వేషించడం మానేశాం. ఎందుకు మార్పులు వచ్చాయి అనేది అర్థం చేసుకోవాలి. ఎవరూ అడగలేదని, అడిగితేనే సమస్య పరిష్కారం అయ్యేదని భ్రమల్లో వున్నాం. ఇదే అవకాశంగా కొందరు రెచ్చగొట్టి సంఘటిత శక్తిని బలహీన పరచాలని చూస్తారు.

ఏ సమస్య అయిన సంఘటిత శక్తిగా పోరాడితే తప్ప పరిష్కారం కాదనేది అర్థం చేసుకొంటే మనం చేయాల్సిన కర్తవ్యం బోధ పడుతుంది. విధానాలలో మార్పులు తెచ్చేవారిపై పోరాటాలకు సిద్ధమవుదాం.!

### SMS Alert

**చందాదారులకు విజ్ఞప్తి :** ఐక్యఉపాధ్యాయ పత్రిక చందాదారులుగా వున్న వారు మీ చందా నంబర్, పేరు, జిల్లా, ఫోన్ నెంబర్ పోస్టుకార్డు / ఇ-మెయిల్ ద్వారా పంపగలరు. ప్రతి నెల పత్రిక 11,12 తేదీలలో పోస్టు అవుతుంది. వెంటనే మీకు మెసేజ్ ఆటో జనరేట్ అయి మీ మొబైల్‌కి మెసేజ్ వస్తుంది. పైన తెలిపిన వివరాలతో పాటు ఒక సంవత్సరం / 5 సం॥ / 10 సం॥ / ఏజెన్సీ ఏదనే వివరం కూడా తెలుపగలరు. – సంపాదకవర్గం

# రాష్ట్ర మధ్యంతర కౌన్సిల్ సమావేశం

ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర మధ్యంతర కౌన్సిల్ సమావేశం ఆగస్టు 8,9 తేదీల్లో విజయవాడ మాంటిస్సోరి కళాశాలలో జరిగినది.

రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు యుటియఫ్ పతాకావిష్కరణతో సమావేశాలు ప్రారంభం అయినవి. అధ్యక్షోపన్యాసంలో ఐ.వెంకటేశ్వర రావు మాట్లాడుతూ ఇటీవల కాలంలో సాధించిన విజయాలు, ఫ్యాప్టో, జెఏసిలలో మన పాత్ర గురించి వివరించారు. ప్రభుత్వ అక్రమ బదిలీల నిలుపుదలకు పిడిఎఫ్ ఎమ్మెల్సీల నిరాహారదీక్ష, మద్ధతుగా యుటియఫ్ ధర్నా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చాయని ఫలితంగా ముఖ్యమంత్రి కౌన్సిలింగ్ ద్వారానే బదిలీలు అని ప్రకటించాల్సి వచ్చిందని తెలిపారు.

ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం యుటియఫ్ చేసిన కృషిని ప్రశంసించారు. సామాజిక సమస్యలపై కూడ యుటియఫ్ కృషి చేయాలన్నారు. విద్య సమాజంలో అసమానతలు తొలగిస్తుం దన్నారు. ప్రజల్లో విద్యపట్ల ఉన్న ఆకాంక్షను కార్పొరేట్ శక్తులు ఉప యోగించుకుంటున్నాయన్నారు. విద్యార్థుల, తల్లిదండ్రుల కేంద్రంగా ఉద్యమాలు ఉండాలన్నారు. రాజకీయ పార్టీల అజెండాలో విద్య చేరేలా చూడాలన్నారు. విద్యావికాస వేదిక కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి మాట్లాడుతూ సమాజ మార్పుకి, అభివృద్ధికి కీలకమైంది విద్య. అలాంటి విద్య నేడు వ్యాపారమయింది. ప్రభుత్వ విద్య నిర్లక్ష్యానికి గురి అవుతోంది. వీటికి వ్యతిరేకంగా యుటియఫ్ పోరాడాలన్నారు. విద్యావికాస ఉద్యమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్ని ప్రోత్సహించాలని, ఇప్పటికే మంచి పాఠశాలలుగా ప్రజాదరణ పొందిన పాఠశాలలను గుర్తించి, వారిని అభినందిం చాలన్నారు. వారి అనుభవాలను అందరికీ అందించాలన్నారు.

కార్పొరేట్ విద్యలో జరుగుతున్న ఫీజుల దోపిడీ, విద్యా విధానంలో ఉన్న లోపాలు ప్రజలదృష్టికి తేవాలన్నారు. అందుకోసం విద్యార్థుల తల్లిదండ్రులతో సదస్సులు నిర్వహించాలన్నారు. విద్యావికాస ఉద్యమం లో యుటియఫ్ కార్యకర్తలు చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.

అనంతరం గత కౌన్సిల్ తర్వాత నిర్వహించిన కార్యకలాపాలను వివరించారు. భవిష్యత్ కర్తవ్యాలను ప్రతిపాదించారు. రాష్ట్ర కోశాధికారి కె.సంజీవరెడ్డి ఆర్థిక నివేదికను ప్రవేశపెట్టారు. నివేదికలపై జరిగిన చర్చల్లో సిహెచ్.రవీంద్ర (శ్రీకాకుళం), కె.సురేష్‌కుమార్, డి.రామ శేషయ్య (కర్నూలు), టి.కామేశ్వరరావు, డివి రాఘవులు (తూర్పు గోదావరి), ఎం.హనుమంతరావు (గుంటూరు), పి.రమణారెడ్డి, ఎం. వెంకటేశ్వరరెడ్డి (ప్రకాశం), కె.శేషగిరిరావు, మురళీమోహన్ (విజయ నగరం), బి.లక్ష్మీరాజా(కడప), కె.పరంధామయ్య (నెల్లూరు), ఎస్‌కె సాబ్జీ (పశ్చిమగోదావరి), వైఏఆర్‌కె ప్రసాద్, కె.జాజులు (విశాఖ), కోటేశ్వరప్ప (అనంతపురం), ఎన్.గుణశేఖర్‌రెడ్డి, ఎం. సోమశేఖర నాయుడు (చిత్తూరు), కెఏ ఉమామహేశ్వరరావు (కృష్ణా) మరియ ఎన్.అరుణకుమారి (తూ॥గో॥), నిర్మల (విజయనగరం) పాల్గొన్నారు. చర్చల అనంతరం నివేదికలను ఆమోదించారు. భవిష్యత్ కర్తవ్యాలు నిర్ణయించడం జరిగింది.

**భవిష్యత్ కర్తవ్యాలు:**

1. **క్యాంపెయిన్స్ :** ఆగస్ట్ 31లోగా పూర్తి చేయాలి. సెప్టెంబర్ 10 నాటికి చేర్పించిన సభ్యత్వం ఫైనల్ చేయాలి.
2. ఆగస్ట్ 10 యుటియఫ్ ఆవిర్భావ దినోత్సవం, ఆగస్ట్ 12 ఎస్‌టిఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అన్ని మండల / ప్రాంతీయ / డివిజన్ / జిల్లా కేంద్రాలలో పతాకావిష్కరణలు జరపాలి.
3. విద్యావికాస వేదిక కార్యక్రమాల్లో చురుకుగ్గా పాల్గొనాలి. వెంటనే జిల్లాల్లో సమావేశాలు ఏర్పాటు చేసుకొని సర్వేలు, సదస్సులు సెప్టెంబర్ 30లోపు పూర్తి చేయాలి. జిల్లా ఆఫీస్ బేరర్స్ నుంచి విద్యావికాస వేదికకు ఒక బాధ్యున్ని కేటాయించాలి. ఆర్థిక సహకారం అందించాలి.
4. మున్సిపల్,ఎయిడెడ్, పిఆర్‌సి సంబంధిత సమస్యలు, ఇప్పటికే పెండింగ్‌లో వున్న ప్రధాన సమస్యలపై ఆగస్ట్ 20, 21 తేదీల్లో జిల్లా కేంద్రాల్లో ధర్నాలు, సెప్టెంబర్ 3న రాష్ట్రస్థాయి ధర్నా విజయవాడలో జరపాలి.
5. **ఐక్యఉపాధ్యాయ :** ఇకపై పత్రిక క్యాంపెయిన్ రెండు దశలుగా చేయాలి. సెప్టెంబర్ నుంచి డిసెంబర్ వరకు స్పెషల్ క్యాంపెయిన్‌గా, జనవర్ నుండి ఏప్రిల్ వరకు జనరల్ క్యాంపెయిన్‌గా నిర్వహించాలి. ఈ క్యాంపెయిన్ సందర్భంగా అత్యధిక పత్రికలు చేర్పించిన జిల్లాలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు మరియు 50పైన చేర్పినటువంటి వారికి వ్యక్తిగత కన్సొలేషన్ బహుమతులు ఇవ్వబడతాయి. సెప్టెంబర్ నుండి జరగబోయే స్పెషల్ క్యాంపెయిన్‌లో గతంలో యిచ్చిన కోటాలు పూర్తి చేయాలి.
6. **మహిళా విభాగం :** రాష్ట్రస్థాయి వర్క్‌షాప్ సెప్టెంబర్ 20న విజయవాడలో జరపాలి. ఈ వర్క్‌షాప్‌కి జిల్లా మహిళా విభాగం సభ్యులందరు హాజరుకావాలి. ఇప్పటివరకు మహిళా విభాగాలు ఏర్పాటు చేయని జిల్లాలు సెప్టెంబర్ 20లోపు పూర్తిచేయాలి.
7. **రాష్ట్ర విద్యాసదస్సు :** ఎస్‌టిఎఫ్ఐ పిలుపు మేరకు కేంద్రం ప్రతిపాదించిన న్యూ ఎడ్యుకేషన్ పాలసీ అంశంగా రాష్ట్రస్థాయి విద్యాసదస్సు అక్టోబర్‌లో జరపాలి.
8. ఈ విద్యాసంవత్సరంలో 10వ తరగతి మోడల్ పేపర్లు ముద్రించాలని నిర్ణయించాము.
9. **సెప్టెంబర్ 2 సమ్మె :** ట్రేడ్ యూనియన్లు జరుపుతున్న అఖిలభారత సమ్మెకు సంఘీభావ కార్యక్రమాలుగా ర్యాలీలు, ధర్నాలు, సదస్సులు జరపాలి.
10. ఆసియా ఫసిఫిక్ రిజినల్ కాన్ఫరెన్స్‌హాల్, సాలిడారిటీ విత్ క్యూబా సమావేశమునకు సెప్టెంబర్ 8,9 హనాయ్‌కి రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు హాజరుకావాలి.

## జిఓ 53 నిలుపుదల చేయాలి

విద్యాశాఖ క్షేత్రస్థాయి పరిస్థితుల్ని పరిశీలించకుండా 1647 ఉన్నత పాఠశాలల్లో తెలుగుమీడియం విద్యార్థులను 2 కి.మీ. దూరంలో గల యుపి పాఠశాలలు లేదా ఉన్నత పాఠశాలలకు తరలించాలంటూ యిచ్చిన జిఓ 53ని వెంటనే రద్దు చేయాలని యుటియఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు మరియు పిడిఎఫ్ ఎమ్మెల్సీలు వి. బాలసుబ్రహ్మణ్యం, డా॥ఎం.గేయానంద్, వై.శ్రీనివాసుల రెడ్డి, బి. నాగేశ్వరరావులు ఆగస్ట్ 17న విద్యాశాఖ కార్యదర్శి ఆర్‌పి సిసోడియాని మరియు కమీషనర్ & డైరెక్టర్ సంధ్యారాణిగారిని కలిసి విజ్ఞప్తి చేశారు.



**పి.బాబురెడ్డి,** UTF
రాష్ట్ర ప్రధానకార్యదర్శి

ఉన్నత పాఠశాలలు బాగా నడవాలంటే ఇంగ్లీషు, తెలుగు రెండు మీడియంలు కొనసాగించాలని, తెలుగు మీడియం విద్యార్థుల్ని బలవంతంగా తరలించడం సరైందికాదని వివరించారు.

యుటియఫ్ మరియు పిడిఎఫ్ ఎమ్మెల్సీలు విజ్ఞప్తి మేరకు విద్యాశాఖ కార్యదర్శి జిఓ 53ని వెంటనే నిలుపుదల చేస్తూ మెమె నం.596, తేదీ.18.08. 2015ఉత్తర్వులు విడుదల చేశారు.

## 2008 హామీ పత్రాల టీచర్లకు వేతన వ్యత్యాసం తొలగించాలి

2008 డిఎస్‌సి నియామకాలలో ఏర్పడిన ఆటంకాలవలన 2011 నవంబర్ తర్వాత జాయిన్ అయిన ఉపాధ్యాయులకు నూతన పిఆర్‌సిలో ఏర్పడిన వేతన వ్యత్యాస సమస్యను పరిష్కరించాలని యుటియఫ్ ఆర్థిక శాఖ కార్యదర్శి మరియు డైరెక్టర్ ఆఫ్ ట్రెజరీస్ ఆఫ్ అకౌంట్స్‌వారికి ఆగస్ట్ 11న ప్రాతినిధ్యం చేయడమైనది.

ఆర్థికశాఖకి విద్యాశాఖ నుండి వివరాలతో కూడిన ప్రపోజల్స్ వెళ్ళ వలసి ఉంది. యుటియఫ్ ప్రతిపాదనలుగా...

1. జిఓ నం.52, తేది.25.02.2010 ద్వారా ఆమోదించబడిన పిఆర్‌సిలోనే అప్రెంటీస్ విధానం రద్దు అయినది 2008 డిఎస్‌సి వారు 2010 నవంబర్‌లో జాయిన్ అయినారు. కావున 2008 డిఎస్‌సి ఉపాధ్యాయులకు అప్రెంటిస్ రద్దుచేసి రెగ్యులర్ స్కేల్‌లో నోషనల్ ఫిక్సేషన్‌కు అనుమతించాలి.
2. అప్రెంటిస్ సర్వీస్ మొదటి సంవత్సరం పూర్తి చేసిన రోజున నోషనల్ ఇంక్రిమెంట్‌తో 01.07.2013నాడు ఫిక్సేషన్‌కు అనుమతివ్వాలి.
3. ఫండమెంటల్ రూల్ 27 నిబంధననుసరించి ప్రీమెచ్యూర్ ఇంక్రిమెంట్ మంజూరు చేసి వేతన వ్యత్యాసం సరిచేయాలి లేదా
4. 10వ పిఆర్‌సిలో వీరికి ఇంక్రిమెంట్ తేదీకి ఆప్షన్ సౌకర్యం కల్పించాలి.

### మంత్రిమండలి ఎజెండాలో ఉద్యోగుల ఊసేది - యుటియఫ్

మంత్రిమండలి సమావేశాల్లో పిఆర్‌సి అలవెన్సులపై కేబినెట్ ఆమోదం తీసుకొని ఉత్తర్వులు యిస్తామని ఆర్థికమంత్రి రాష్ట్ర జెఏసికి హామీ యిచ్చినప్పటికీ ఆగస్ట్ 29న తర్వాత జరిగిన సమావేశాల్లో ఎజెండాలో లేకపోవడం పట్ల యుటియఫ్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఖండించారు. అదే విధంగా దహన ఖర్చులు 20వేలు పెంపుదల చేస్తూ ఉత్తర్వులు ఇవ్వకపోవడం చాలా అన్యాయమన్నారు. జులై 2013 నుండి మే 2014 మధ్య రిటైరైన వారికి నేటికి పిఆర్‌సి అమలుకు ఉత్తర్వులు ఇవ్వలేదని వారికి ఫిక్సేషన్, గ్రాట్యూటీ చెల్లింపులకు మరియు అర్ధ జీతపు సెలవు ఎన్‌క్యాష్‌మెంట్‌కు ఉత్తర్వులు వెంటనే యివ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జనవరి 2015 నుండి డిఏ బకాయిలు చెల్లింపు పై కేబినెట్ ఆమోదం తీసుకొంటామని ఆర్థిక మంత్రి హామీ యిచ్చినా ఈ నాటికి రాలేదని నిరసన వ్యక్తం చేశారు.

### జెఏసి ప్రాతినిధ్యం

#### ఉద్యోగుల డిమాండ్లపై ఆర్థికమంత్రి హామీ

ఎపిజెఏసి ప్రభుత్వ ముందుంచిన డిమాండ్లు పై ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణునితో ఆగస్ట్ 20న మంత్రి చాంబర్‌లో జెఏసి నేతలు చర్చించారు. కాంట్రాక్టు కంటింజెంట్ ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలని జెఏసి నేతలు పట్టుబట్టారు. దీనికి మంత్రుల కమిటీ సమావేశం కావడం ఆలస్యమైందనీ, త్వరలో వెంటనే సమావేశమై నిర్ణయం తీసుకొంటామని ఆర్థిక మంత్రి తెలిపారు. 10వ పిఆర్‌సి అలవెన్సులపై ఆర్థికశాఖ లెక్కలు ఎక్కువ చూపించారని పిఆర్‌సి సిఫారసుల మేరకు అదనపు భారాన్ని మాత్రమే లెక్కించాలని చెప్పగా కేబినెట్‌లో ఆమోదం తీసుకొని ఉత్తర్వులు యిస్తామని మంత్రి చెప్పారు. ప్రభుత్వరంగ సంస్థల ఉద్యోగులకు 60 సంవత్సరాలకు రిటైర్మెంట్ వయస్సు పెంపు, పదవ పిఆర్‌సి అమలుకు కేబినెట్ ఆమోదం తీసుకొని వెంటనే అమలు చేయాలని జెఏసి పట్టుబట్టింది. ఈ రాయితీలు పబ్లిక్‌సెక్టార్ ఉద్యోగులకు అమలు చేస్తామని అయితే దీనిపై కూడా కేబినెట్ అనుమతి తీసుకొంటామని చెప్పారు. 10వ పిఆర్‌సి (2014 జూన్ 2 నుండి 2015 మార్చి 31 వరకు) అరియర్సు చెల్లింపు విషయమై నిర్ణయం తీసుకోవాలని కోరగా కేబినెట్ సబ్ కమిటీ సమావేశమై నిర్ణయం తీసుకుంటామన్నారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు పెంచుతామని, విధివిధానాలు రూపొందిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. జులై 2013 మే 2014 మధ్య రిటైరైన వారికి పిఆర్‌సి అమలు ఉత్తర్వులు గ్రాట్యూటీపెంపు, దహన క్రియ ఖర్చుల పెంపు, తదితర జివోలు వెంటనే విడుదల చేయాలని జెఏసి నేతలు డిమాండ్ చేశారు.

ప్రతినిధి వర్గంలో ఎపిజెఏసి ఛైర్మన్ పి.అశోక్‌బాబు, సెక్రెటరీ జనరల్ ఐ.వెంకటేశ్వరరావులతో పాటు కోఛైర్మన్లు బొప్పరాజు వెంకటేశ్వర్లు, కమలాకరరావు, హృదయరాజు, ఎన్.చంద్రశేఖర్‌రెడ్డి, వీరేంద్రబాబు, ఉదయ బాస్కర్, యోగేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### రేషనలైజేషన్, బదిలీల్లో సమగ్రమైన ఉత్తర్వులు ఇవ్వాలి - ఫ్యాప్టో

రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన రేషనలైజేషన్, బదిలీల ఉత్తర్వులలో అసంబద్ధంగా ఉన్న అంశాలు తొలగించి, సమగ్రమైన ఉత్తర్వులు ఇవ్వాల్సిందిగా పాఠశాల విద్యాశాఖ కార్యదర్శిని మరియు డైరెక్టర్ గారిని ఫ్యాప్టో నాయకులు కలిసి పలు అంశాలపై ప్రాతినిధ్యం చేయడమైనది.

**ముఖ్యమైన అంశాలు :**

1. ప్రధానోపాధ్యాయులకు మాగ్జిమమ్ సర్వీస్ 5 సం॥లుగా మార్చి నందున ప్రిఫరెన్షియల్ కేటగిరి, అవార్డింగ్ పాయింట్స్‌లో కూడ 5 సం॥లుగా ఇవ్వాలి.
2. ఇంగ్లీషు మీడియం ఆప్షన్, గణితం ఆప్షన్‌లాంటివి రేషనలైజేషన్‌తో ముడిపడి ఉన్నందున పై రెండు మార్పులు రేషనలైజేషన్ సందర్భంలో అమలు చేయాలి.

**సెప్టెంబర్ 2 సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి**

సెప్టెంబర్ 2న జరుగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని జెఏసి రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఐ.వెంకటేశ్వర రావు పిలుపునిచ్చారు.

ఆగస్ట్ 26న విశాఖలోని ఎన్‌జిఓ హోమ్ కార్యాలయంలో ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల ప్రాంతీయ సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసగించారు. జెఏసిలో భాగస్వామ్యం అయిన అన్ని సంఘాలు సమ్మెకు మద్దతు ఇవ్వాలని కోరారు. 1991 తర్వాత 16వ సార్వత్రిక సమ్మె అన్నారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక చర్యలకు పాల్పడుతోందన్నారు. సంఘాలు పెట్టకుండా చట్టాలు చేస్తున్నారన్నారు. విదేశీ, స్వదేశీ కార్పొరేట్లకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకుంటూ ప్రజలు, కార్మికులు, ఉద్యోగులపై భారాలు వేస్తున్నారని తెలిపారు.

ధరలు తగ్గిస్తామని ఎన్నికల్లో వాగ్దానం చేసి ఓట్లు పొందారని, గెలిచిన తర్వాత అంబానీ, అదానీల సేవలో తపిస్తున్నారన్నారు. కనీస వేతనం రూ.15000/-లు అమలు కావడం లేదన్నారు. అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయడం లేదన్నారు. పైగా ఉన్న ఉద్యోగాలను తొలగించడం, కార్మిక, ఉద్యోగుల హక్కులపై దాడి పెరిగిందన్నారు. ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా జరుగు సార్వత్రిక సమ్మెలో పాల్గొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఒక హెచ్చరిక చేయాల్సిన సందర్భమొచ్చిందన్నారు.

**ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల ప్రాంతీయ సదస్సులో జెఏసి ఏపి సెక్రటరీ జనరల్ వెంకటేశ్వరరావు**

సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జిఎస్ రాజేశ్వరరావు మాట్లాడుతూ కార్మిక, ఉద్యోగ, ఉపాధ్యాయుల ఉనికికే ప్రమాదం వచ్చిందన్నారు. సెప్టెంబర్ 2న 11 కేంద్ర కార్మిక సంఘాలు, 40 స్వతంత్ర ఫెడరేషన్‌లు సమ్మెలో పాల్గొంటున్నాయన్నారు. సమ్మెకు దారితీసిన పరిస్థితులను క్షుణ్ణంగా వివరించారు. జెఏసి రాష్ట్ర కో-చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉద్యోగులంతా ఒక్కటేనని సమ్మె ద్వారా చాటాలని పిలుపునిచ్చారు.

**సమ్మెకు మద్దతు ప్రకటించిన జెఏసి నేతలు**

సెప్టెంబర్ 2న జరిగే అఖిలభారత స్థాయి సార్వత్రిక సమ్మెకు జెఏసిలోని పలు సంఘాలు మద్దతు ప్రకటించాయి. ఏపి ఎన్జీఓ జిల్లా అధ్యక్షులు కె.ఈశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి, ఆర్టీసీ ఎన్ఎంయు, ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ రాష్ట్ర అధ్యక్షులు పొలాకి శ్రీనివాసరావు, సర్వేయర్ రాష్ట్ర ఎంప్లాయీస్ యూనియన్ అసోసియేషన్ అధ్యక్షులు డిడి ప్రసాదరావు, ఎంఇఓల రాష్ట్ర అధ్యక్షులు సంజీవరావు, నర్సింగ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు భాగ్యలక్ష్మి, గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి సుబ్రహ్మణ్యం, విశాఖ జిల్లా ఎన్జీఓ సంఘం అధ్యక్షులు రవిశంకర్ తదితరులు ప్రసంగిస్తూ సమ్మెకు మద్దతు ప్రకటించారు.

3. 30% మైనస్ పాయింట్లు సంస్థాపరంగా ఉండరాదు.
4. మెడికల్ బోర్డు నుండి వైద్య ధృవీకరణ పత్రాలు పొందేందుకు నిర్దిష్టమైన తేదీలు ప్రకటించాలి.
5. కేటగిరి-4 పాఠశాలల జాబితా సెప్టెంబర్ 6వ తేదీలోగా ప్రకటించాలి.
6. బదిలీలలో కటాఫ్ తేది.01.09.2015గా మార్పు చేయాలి.
7. డిసీజెస్‌లో అసంబద్ధంగా ఉన్నవాటిని తొలగించాలి.

**సర్వీస్ రూల్స్‌పై సమావేశం**

**నెల రోజుల్లో పరిష్కరిస్తామని విద్యాశాఖమంత్రి హామీ**

ఉపాధ్యాయుల ఉమ్మడి సర్వీస్ రూల్స్‌పై చర్చించేందుకు విద్యాశాఖామంత్రి గంటా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఉపాధ్యాయ సంఘాలు, ఎమ్మెల్సీలతో సెప్టెంబర్ 1వ తేదీన సమావేశం జరిగింది.

రెండు దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న సర్వీస్ రూల్స్ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందని సంఘాలు సహకరించాలని మంత్రి కోరారు. యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సుప్రీంకోర్టులో కేసు ఉందనే కారణంగా పర్యవేక్షణ అధికారుల పోస్టులు భర్తీ చేయకపోవడం వల్ల విద్యావ్యవస్థ బలహీన పడిందన్నారు.

లోకల్ క్యాడర్ డిక్లరేషన్ కోసం ఢిల్లీకి పంపిన ఫైలును ప్రభుత్వ అధికారులు పర్యవేక్షించి త్వరగా రాష్ట్రపతి అనుమతిపొందేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో రాజకీయ పలుకుబడిని కూడ ఉపయోగించాలని అన్నారు.

అలా సాధ్యం కాని పక్షంలో 73,74 రాజ్యాంగ సవరణల ప్రకారం రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్ని స్థానిక సంస్థలకు అప్పజెప్పాలని కోరారు.

ప్రభుత్వ పాఠశాలల్లోని ఉపాధ్యాయుల హక్కులకు భంగం కలగ కుండా సమస్య పరిష్కారం చేయాలని కోరారు.

పిడిఎఫ్ ఎమ్మెల్సీలు వి.బాలసుబ్రహ్మణ్యం సమస్యపై నిపుణుల కమిటీ ఏర్పాటు చేసి, న్యాయసలహా కూడా తీసుకొని పరిష్కారం చేయాలన్నారు.

ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఎమ్మెల్సీలు పలు అభిప్రాయాలు తెలిపారు.

సమస్య పరిష్కారానికి నిపుణుల కమిటీ ఏర్పాటుచేసి ఒక్క నెలలో పరిష్కారం చేస్తామని, అవసరం అయితే అసెంబ్లీలో తీర్మానం కూడ చేస్తామని విద్యాశాఖా మంత్రి తెలిపారు.

సమావేశంలో విద్యాశాఖామంత్రితోపాటు సమాచార ఐటి శాఖా మంత్రి పల్లె రఘునాథరెడ్డి, పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి ఆర్‌పి సిసోడియా, ప్రత్యేక అధికారి ఎం.వి.సత్యనారాయణ, పాఠశాల విద్యా కమీషనర్ కె.సంధ్యారాణి, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఎస్.బాల సుబ్రహ్మణ్యం, పిడిఎఫ్ ఎమ్మెల్సీలు వి.బాలసుబ్రహ్మణ్యం, ఆర్.సూర్యారావులతోపాటు టీచర్ ఎమ్మెల్సీలు గాదె శ్రీనివాసులు నాయుడు, పుల్లయ్య, ఎ.ఎస్.రామకృష్ణ, యుటియఫ్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఐ.వెంకటేశ్వరరావు, పి.బాబురెడ్డి, అన్ని ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఆగస్ట్ 20,21 తేదీల్లో జరిగిన ధర్నా కార్యక్రమాలు

## శ్రీకాకుళం జిల్లా

### బదిలీల షెడ్యూల్ తక్షణమే విడుదల చేయాలి

**- రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వర రావు**

యుటియఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కలెక్టరేట్ ఎదుట ఆగస్ట్ 21న ధర్నా నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు రెడ్డి మోహనరావు అధ్యక్షతన జరిగిన ధర్నా శిబిరంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వర రావు మాట్లాడుతూ బదిలీల షెడ్యూల్ విడుదల చేయటంలో విద్యాశాఖ మంత్రి వైఖరిని తీవ్రంగా ఖండించారు. తక్షణం బదిలీల షెడ్యూల్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

రాష్ట్ర ప్రభుత్వం సర్వీస్ రూల్స్ సమస్య పరిష్కరించి పర్యవేక్షణా అధికారుల పోస్టులు భర్తీ చేయాలన్నారు. మున్సిపల్ ఉపాధ్యాయులు సర్వీస్ రూల్స్ విడుదల చేయాలని, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని, ఎయిడెడ్ ఉపాధ్యాయులకు హెల్త్‌కార్డులు ఇవ్వాలని, జీతాల బడ్జెట్ వెంటనే విడుదల చేయాలని, పండిట్స్, పిఇటి పోస్టులు స్కూల్ అసిస్టెంట్ పోస్టులుగా అప్‌గ్రేడ్ చేయాలని, 2008 డిఎస్‌సి హామీ పత్రాల వారికి నూతన పిఆర్‌సిలో వేతన రక్షణ కల్పించాలని, స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలని, డిఎస్‌సి 2014 నియామకాలు వెంటనే చేపట్టాలని తెలియజేశారు. జిల్లా జెఏసి చైర్మన్ హనుమంతు, సాయిరాం, గెజిటెడ్ ఆఫీసర్ జిల్లా కన్వీనర్ పి.జానకిరామ్, సిఐటియు జిల్లా నాయకులు కె.శ్రీనివాస్ ధర్నాకు మద్దతు పలికారు.

జిల్లా ప్రధానకార్యదర్శి సిహెచ్.రవీంద్ర మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న జెడ్‌పిపిఎఫ్ వ్యక్తిగత ఖాతాల స్లిప్పులు వెంటనే విడుదల చేయాలని, మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లుల చెల్లింపులు వేగవంతం చేయాలని జిల్లా అధికారులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు కె.కామేశ్వరరావు, సహాధ్యక్షులు ఎస్.కిషోర్‌కుమార్, ఎం.వాగ్దేవి, ట్రెజరర్ పి.అప్పారావు, జిల్లా కార్యదర్శులు ఏ.భాస్కరరావు, పి.ధర్మారావు, బి.శ్రీరామమూర్తి, ఎస్.జగదీశ్వరరావు, డి.ప్రకాశరావు, కె.వి.శ్రీరామమూర్తి, బి.చిట్టిబాబు, కె.వైకుంఠరావు, ఎం.బాబురావు, ఎస్.వెంకటరావు, కె.గౌరునాయుడు, ఆర్.ఆనందరావు, కె.రాజారావు, యుటియఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి.రామలక్ష్మి, రాష్ట్ర కౌన్సిలర్స్ బి.జనార్ధనరావు, పి.మురళి, సుదర్శనం, ఉమాశంకర్‌లతో సహా సుమారు 300మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విజయనగరం జిల్లా

### పాఠశాల విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

ఆగస్ట్ 21న విజయనగరం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట యుటియఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు ఎస్.మురళీ మోహన్ అధ్యక్షతన ధర్నా జరిగింది. ధర్నా శిబిరాన్ని జిల్లా గౌరవాధ్యక్షులు శివవర్మ ప్రారంభించారు. అనంతరం రాష్ట్ర సహాధ్యక్షులు కె.విజయ గౌరి మాట్లాడుతూ విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యలపై పూటకో మాట చెప్పి ప్రభుత్వం కాలం గడుపుతుందని, పరిష్కారం అయ్యే సమస్యలపై కూడా నిర్లక్ష్యం వహించడం వలన విద్యా ప్రమాణాలను బలహీన పడుతున్నాయని అన్నారు. పిఆర్‌సిలో 2008 హామీ పత్రాల అభ్యర్థులకు అన్యాయం జరిగిందని, మున్సిపల్ ఎయిడెడ్ టీచర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

జిల్లా అధ్యక్ష,ప్రధానకార్యదర్శులు ఎస్.మురళి, కె.శేషగిరి మాట్లాడుతూ అన్ని మేనేజ్‌మెంట్లలో గల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి చేసిన కృషిని వివరించారు.

రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం.కృష్ణారావు, జిల్లా సహాధ్యక్షులు జి. వెంకటరావు, జి.నిర్మల, కోశాధికారి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యా వ్యతిరేక విధానాలు విడనాడాలన్నారు. ధర్నాలో జిల్లా కార్యదర్శులు ఎ.సత్యశ్రీనివాస్, జె.ఈశ్వరరావు, రమేష్, చంద్రపట్నాయక్, జి.పార్వతి, వి.ప్రసన్నకుమార్, లక్ష్మణరావు, వై.స్వామినాయుడు, జి.వెంకట రావులతో పాటు మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అనంతరం కేంద్రమంత్రి అశోకగజపతి రాజుకి ధర్నా డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ప్రత్యేకించి ఉపాధ్యాయుల సర్వీస్ రూల్స్ గురించి మాట్లాడారు. జిల్లా కలెక్టర్ ఎంఎం రాంనాయక్ కలిసి వినతిపత్రం అందజేసి జిల్లాలో విద్యారంగ సమస్యలు గురించి వివరించారు.

## విశాఖపట్నం జిల్లా

### ఉపాధ్యాయుల సమస్యలపై యుటియఫ్ ధర్నా

ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలంటూ యుటియఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యాన కలెక్టరేట్ ఎదుట ఆగస్ట్ 21న ధర్నా జరిగింది. కొన్నేళ్లుగా ఉపాధ్యాయుల సమస్యలపై పలు దఫాలుగా విన్నవించినా సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ఏ మాత్రమూ స్పందించక పోవడం శోచనీయమని యుటియఫ్ రాష్ట్రకార్యదర్శి డి.రాము అన్నారు. నూతన పిఆర్‌సిలో అలవెన్సులు, అర్ధజీతపు సెలవు ఎన్‌క్యాష్‌మెంట్, దహన ఖర్చులు పెంపు, గ్రాట్యూటీ పెంపు, శిశు సంరక్షణ సెలవు, జులై 2013 తరువాత రిటైరైన పెన్షనర్లకు ఫిక్సేషన్ తదితర అంశాలపై ఉత్తర్వులు రావాల్సి ఉందన్నారు. మున్సిపల్ టీచర్ల సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. పైగా మున్సిపల్ పాఠశాలల్లో కార్పొరేట్ వారి జోక్యం పెరుగుతుందని ఆరోపించారు. రాష్ట్ర నాయకులు జి. గిరిధర్ మాట్లాడుతూ ఎయిడెడ్ ఉపాధ్యాయుల జీతాలు, పిఆర్‌సి ఎరియర్స్ గ్రాంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

ఎయిడెడ్ పాఠశాలల్లో ప్రమోషన్లు వెంటనే ఇవ్వాల న్నారు. ఖాళీలు భర్తీ చేయాలన్నారు. ఎయిడెడ్ ఉపాధ్యాయులకు హెల్త్‌కార్డులు, ఏపిజిఎల్ఐ వర్తింపజేయాలన్నారు. ధర్నాలో సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కెకె జాజులు, వైఏఆర్‌కె ప్రసాద్, జిల్లా కార్యదర్శులు మహేష్, నాగరాజు, ప్రభాకర్, జిల్లా కోశాధికారి అప్పారావు తదితరు లు పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.

## తూర్పుగోదావరి జిల్లా

### జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా

యు.టి.ఎఫ్. రాష్ట్ర కమిటీ పిలుపు కొరకు ఆగస్ట్ 21న కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించడమైనది. జిల్లా అధ్యక్షులు డి.వి. రాఘవులు తన అధ్యక్షోపన్యాసంలో పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ధర్నా శిబిరాన్ని ప్రారంభించిన రాష్ట్ర కార్యదర్శి కె.ఎస్.ఎస్. ప్రసాద్ సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందినందునఈ ధర్నా చేయవలసి వచ్చిందన్నారు. జిల్లా గౌరవాధ్యక్షులు జి.ప్రభాకరవర్మ మాట్లాడుతూ స్పెషల్ టీచర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. జె.ఎ.సి. ఛైర్మన్ బూరిగ ఆశీర్వాదం, ఆర్ & బి ఉద్యోగుల సంఘ నాయకులు బండారు రామ్మోహన్, కో-ఆపరేటివ్ ఉద్యోగుల నాయకులు

ఫణిపేర్రాజు ధర్నా శిబిరానికి వచ్చి సంఘీభావం తెలియ జేసారు. ఎయిడెడ్ ఉప సంఘం కన్వీనర్ మరియు జిల్లా కార్యదర్శి జోగా అప్పారావు ఎయిడెడ్ సమస్యల పరిష్కారంలో యు.టి.ఎఫ్. చేస్తున్న కృషిని వివరించారు.

యు.టి.ఎఫ్. జిల్లా ప్రధాన కార్యదర్శి టి. కామేశ్వరరావు జిల్లాలో ఉపాధ్యాయుల సమస్యలపై చేస్తున్న కృషిని వివరించారు. ఏజన్సీ ఉపాధ్యాయుల, పాఠశాలల సమస్యలపై జిల్లా కోశాధికారి కె.వి. ప్రసాద్‌బాబు మాట్లాడారు. విలీన మండలాల ఉపాధ్యాయుల సమస్యలపై జిల్లా కార్యదర్శి పి. కృష్ణయ్య మాట్లాడారు. ఎస్.ఎఫ్.ఐ. నాయకులు రాజా తదితరులు సంఘీభావం తెలియజేశారు. తదుపరి వినతిపత్రాన్ని జిల్లా రెవెన్యూ అధికారి యాదగిరికి అందజేశారు. జిల్లాలో పలు మండలాలలో శిక్షణా తరగతులు జరుగుతున్నప్పటికీ సుమారు 500 మంది హాజరైనారు.

### గుంటూరు జిల్లా

#### ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యలు పరిష్కరించండి

దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ఆగస్ట్ 21న యుటియఫ్ నాయకులు, ఉపాధ్యాయులు గుంటూరు కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. కార్యక్రమానికి సంఘం జిల్లా అధ్యక్షులు కె. నాగమల్లేశ్వరరావు అధ్యక్షత వహించారు. ధర్నాను విద్యావికాస జిల్లా కన్వీనర్ జి.ప్రభుదాస్ ప్రారంభించారు. ప్రభుదాసు మాట్లాడుతూ ఏళ్ళు గడుస్తున్నా ప్రభుత్వాలు మారుతున్నా ఉపాధ్యాయుల సమస్యలు మాత్రం అపరిష్కృతంగానే ఉన్నాయని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ ఎంతో చరిత్ర కలిగిన ఎయిడెడ్ విద్యా సంస్థల్లో ఖాళీ అవుతున్న ఉపాధ్యాయ, అధ్యాపక పోస్టులను ప్రభుత్వం భర్తీ చేయట్లేదన్నారు. అలాగే ఎయిడెడ్ ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించట్లేదని, మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావుకు విద్యారంగం గురించి ఆలోచించే తీరిక లేదని ఎద్దేవా చేశారు. మంత్రి పట్టించుకోకపోవటం వల్ల అనేక సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు. కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి ఎం.హనుమంతరావు, రాష్ట్ర ప్రచురణల విభాగం చైర్మన్ ఎన్.తాండవకృష్ణ, జిల్లా గౌరవాధ్యక్షులు ఏ.నాగేశ్వరరావు, జిల్లా కోశాధికారి పి.ప్రేమ్ కుమార్, జిల్లా కార్యదర్శులు శివపూర్ణయ్య, కళాధర్, శ్రీనివాసరెడ్డి, పాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రకాశం జిల్లా

#### కార్పొరేట్ పెత్తనం నివారించాలి

ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యలు పరిష్కరించాలని కోరుతూ యుటియఫ్ జిల్లాశాఖ ఆధ్వర్యంలో ఒంగోలు కలెక్టరేట్ వద్ద ఆగస్ట్ 22న ధర్నా నిర్వహించారు. ధర్నాకు యుటియఫ్ జిల్లా అధ్యక్షులు డి.వీరాంజనేయులు అధ్యక్షత వహించారు.

ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం ధర్నాను ప్రారంభించి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉపాధ్యాయ, పాఠశాలల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోలేదన్నారు. ఎయిడెడ్ పాఠశాలలను మూసివేయాలని, మున్సిపల్ పాఠశాలలపై ఎన్నడూ లేని విధంగా కార్పొరేట్ పెత్తనం, ప్రభుత్వ విద్యావిధానం కుంటు పడడానికి ప్రభుత్వం కుట్రచేస్తుందన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంటే ఉపాధ్యాయ సంఘ నాయకులను, ఎమ్మెల్సీలను కూర్చోబెట్టి చర్చజరిపి సరైన నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారమయ్యేంతవరకు పోరాటాలను కొనసాగించాలన్నారు.

ఎమ్మెల్సీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ కంప్యూటర్ విద్య అందనిద్రాక్షలాగా ఉందన్నారు. మోడల్ స్కూల్స్‌లో సగంమంది రెగ్యులర్ ఉపాధ్యాయులు లేరన్నారు. జిల్లా ప్రధానకార్యదర్శి పి. రమణారెడ్డి మాట్లాడుతూ స్థానికంగావున్న సమస్యలను వెంటనే పరిష్కారం చెయ్యాలని, రెగ్యులరైజేషన్, ప్రొబేషన్ డిక్లరేషన్ చెయ్యాలని, పిఎఫ్ స్లిప్స్ 2014-15 వెంటనే ఆన్‌లైన్‌లో పెట్టాలని సూచించారు.

అనంతరం కలెక్టర్ సుజాతశర్మను పిడిఎఫ్ ఎమ్మెల్సీలు యుటియఫ్ నాయకులు కలిసి వినతి పత్రం ఇచ్చారు. ఈ ధర్నాలో జిల్లా గౌరవ అధ్యక్షులు మీగడ వెంకటేశ్వరరావు, అసోసియేట్ అధ్యక్షులు జె.కేశవ రాజు, సి.రాజసులోచన, కోశాధికారి రవి, జిల్లా ఆఫీసు బేరర్లు, రాష్ట్ర కౌన్సిలర్స్, ఆడిట్ కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

### నెల్లూరు జిల్లా

#### కౌన్సిలింగ్ ద్వారా బదిలీలు జరపాలి

ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యల పరిష్కారానికై యుటియఫ్ రాష్ట్ర సంఘం పిలుపుమేరకు ఆగస్ట్ 21న జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నెల్లూరు జిల్లాశాఖ ఆధ్వర్యంలో మస్తానయ్య అధ్యక్షతన ధర్నా జరిగింది. ఎమ్మెల్సీ వి.బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ప్రభుత్వ విధానాలు ప్రజలను, ఉద్యోగ, ఉపాధ్యాయులను మరింత ఆందోళనకు గురి చేస్తున్నాయన్నారు. పిఆర్‌సి కమిటీ రికమండ్ చేసిన అనేక పిఆర్‌సి అనుబంధ జిఓలు ఇంకా రావాల్సివుందన్నారు. వెంటనే ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించి, బదిలీలను న్యాయబద్ధంగా కౌన్సిలింగ్ ద్వారా జరపాలని డిమాండ్ చేశారు. కాని పక్షంలో శాసన మండలిలో కూడా పోరాటం కొనసాగిస్తామన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ యండపల్లి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ ఎయిడెడ్ మేనేజిమెంట్లలో ఖాళీలను పూరించడం లేదు. అర్హులకు ప్రమోషన్లు ఇవ్వడం లేదు. ఏకీకృత సర్వీస్ రూల్స్‌పై చిత్తశుద్ధిగా పని చేయడం లేదన్నారు.

రాష్ట్ర కార్యదర్శి సి.చంద్రశేఖర్ మాట్లాడుతూ మున్సిపల్ ఉపాధ్యాయుల సర్వీస్ రూల్స్‌ను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లా ప్రధానకార్యదర్శి కె.పరంధామయ్య మాట్లాడుతూ చట్టాలను ఉద్యమాలతోనే నిలబెట్టు కోవాలన్నారు. ధర్నా అనంతరం డిమాండ్ పత్రాలను అదనపు జాయింట్ కలెక్టర్ సాల్మన్‌రాజ్ కుమార్‌కి అందజేశారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా అసోసియేట్ అధ్యక్షురాలు వి.రమాదేవి, మహిళా విభాగం జిల్లా కన్వీనర్ టి.స్వర్ణలత, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బి.శ్రీదేవి, కోశాధికారి కె.నాగి రెడ్డి, కార్యదర్శులు ఎన్‌వి సుబ్బారావు, కె.తులసీరాంబాబు, రామమూర్తి, నవకోటేశ్వరరావు, జివి చలపతిశర్మ, ఎస్‌కె ఖాజావలి, సిహెచ్.రఘు నాథ్, డి.గోపాల్, జిజె రాజశేఖర్, కె.చంద్రశేఖర్‌రెడ్డి, బి.తిరుపతయ్య, ఖాజామొద్దీన్, పి. జనార్ధనం, ఎం.కుమారస్వామి, వివి శేషులు తదితరులు పాల్గొన్నారు. ఈ ధర్నాలో 400మంది ఉపాధ్యాయులు హాజరైనారు.

### చిత్తూరు జిల్లా

#### బదిలీల షెడ్యూల్ వెంటనే ప్రకటించాలి

యుటియఫ్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు చిత్తూరులోని జిల్లా విద్యాశాఖ కార్యాలయం ముందు ధర్నా చేశారు. ధర్నాలో శాసన మండలి సభ్యులు విఠపు బాలసుబ్రహ్మణ్యం, యండపల్లి శ్రీనివాసులు రెడ్డిలు పాల్గొని ప్రసంగించారు. వారు మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలల్లో ఎన్‌రోల్మెంట్ పడిపోతున్నా, ప్రభుత్వం ఉపాధ్యాయ ఖాళీ పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోకపోవడం శోచనీయమన్నారు. అదే

# ఎస్‌ఎస్‌సి మోడల్ టెస్ట్ పేపర్ల
# రచయితల అభినందన సభ

యుటియఫ్ ప్రచురణ కమిటీ ఆధ్వర్యంలో ఆగస్టు 23న ఎస్ఎస్‌సి మోడల్ టెస్ట్‌పేపర్ల రచయితల అభినందనసభ యుటియఫ్ రాష్ట్ర కార్యాలయం విజయవాడలో జరిగింది. సభకు ప్రచురణల కమిటీ చైర్మన్ ఎన్.తాండవకృష్ణ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న శాసనమండలి ఫ్లోర్‌లీడర్, పిడిఎఫ్ ఎమ్మెల్సీ వి.బాల సుబ్రమణ్యం ప్రసంగిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంస్కరణల పేరుతో విద్యారంగంలో హడావుడిగా చేసే నిర్ణయాలు ఉపాధ్యాయుల్లో, విద్యార్థుల్లో గందరగోళాన్ని సృష్టించే విధంగా ఉంటున్నాయన్నారు. సమాజంలో వచ్చే మార్పులకనుగుణంగా చేసే సంస్కరణలు శాస్త్రీయ మైనవిగా, ప్రజానుకూలంగా ఉండాలన్నారు.

పిడిఎఫ్ ఎమ్మెల్సీ బి.నాగేశ్వరరావు ప్రసంగిస్తూ యుటియఫ్ అకడమిక్ విభాగం ఎప్పటికప్పుడు విద్యారంగంలోనూ, పరీక్షా విధానంలో వచ్చే మార్పులను మరింత లోతుగా అధ్యయనం చేసి ప్రభుత్వానికి సూచించాలన్నారు.

యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు ప్రసంగిస్తూ విద్యారంగంలో సంస్కరణలు, పరీక్షా విధానంలో మార్పులు చేసే ముందు విద్యాహక్కు చట్టంలో పేర్కొన్న అంశాలు పటిష్టంగా అమలు చేయాలన్నారు. విద్యాహక్కు చట్టం అమలు గురించి యుటియఫ్ పలు సందర్భాలలో ప్రభుత్వానికి ప్రాతినిధ్యంచేసిందని అన్నారు.

రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి ప్రసంగిస్తూ రాష్ట్రంలో ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంతోపాటు, విద్యారంగ సమస్యల పరిష్కారానికి యుటియఫ్ కృషి చేస్తున్నదన్నారు. పేద విద్యార్థులకు అందుబాటులో ఉండేలా ప్రచురణల కమిటీ ఆధ్వర్యంలో తయార వుతున్న ఎస్ఎస్‌సి మోడల్, టెస్ట్ పేపర్లు దశాబ్దాల తరబడి విద్యార్థుల అభిమానాన్ని చూరగొంటున్నాయన్నారు.

సభలో ప్రచురణల కమిటీ కన్వీనర్ వై.నాగభూషణరావు ప్రచురణల నివేదికను ప్రవేశపెట్టారు. రాష్ట్ర కోశాధికారి సంజీవ రెడ్డి, కృష్ణా జిల్లా ప్రధానకార్యదర్శి కెవి ఉమామహేశ్వరరావు, ప్రచురణ కమిటీ సభ్యులు బివి రమణమూర్తి, ఎంవి రంగాచార్యులు తదితరులు పాల్గొని ప్రసంగించారు.

అనంతరం మోడల్‌టెస్ట్ పేపర్ల రచయితలు ఎస్‌పి మనోహర్ కుమార్, ఎన్.కుమార్‌రాజా, పి.జాకబ్, ఎస్.బ్రహ్మానందరెడ్డి, ఎం.వెంకటేశ్వర్లు, ఎ.మాణిక్యం, ఎన్.శివశంకర్, పిఎస్ఆర్ చౌదరి, కె.వెంకటేశ్వరరావు, ఎస్‌కె మీరా షరీఫ్‌లను జ్ఞాపికలతో సత్కరించారు.



విధంగా ఆచరణ సాధ్యంకాదని ప్రతిభ ఆధారిత పాయింట్లు కేటాయించడం సమంజసం కాదన్నారు.

ధర్నాకు అధ్యక్షత వహించిన ఎం.సోమశేఖర్‌నాయుడు మాట్లాడుతూ జిల్లాలో మిగిలిపోయిన నెలవారీ ప్రమోషన్లు చేపట్టాలని ఉపాధ్యాయుల రెగ్యులరైజేషన్ పూర్తి చేయాలన్నారు. యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్.సోమచంద్రారెడ్డి మాట్లాడుతూ 2008 డిఎస్‌సి ద్వారా హామీ పత్రాలతో ఉద్యోగంలో చేరినవారికి పేఫిక్సేషన్‌కు వివరణ ఉత్తర్వు లివ్వాలని డిమాండ్ చేశారు. జిల్లా గౌరవాధ్యక్షులు జి.శ్రీరామమూర్తి మాట్లాడుతూ పండిట్, పిఇటి పోస్టుల అప్‌గ్రేడేషన్ వెంటనే చేపట్టాలని, ఎయిడెడ్, మున్సిపల్ టీచర్ల సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.గుణశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో డిఇఓకు అందించారు. డిఇఓ శిబిరం వద్దకు వచ్చి యుటియఫ్ నాయకులు లేవనెత్తిన సమస్యలను వారం రోజుల్లో పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. ఈ ధర్నాలో జిల్లా సహాధ్యక్షులు టి.ఉత్తన్న, కె.వరలక్ష్మి, కోశాధికారి జనార్ధన్‌రెడ్డి, జిల్లా కార్యదర్శులు ఎస్ఎస్ నాయుడు, సూర్యాప్రకాశ్, జి.రాధాకృష్ణ, శివారెడ్డి, ముత్యాలరెడ్డి, రఘుపతిరెడ్డి, ఎస్‌హెచ్ రహమాన్, జి.శ్రీనివా సులు, ఆడిట్ కమిటీ కన్వీనర్ శేఖర్, రాష్ట్ర కౌన్సిలర్లు పార్థసారథి నాయుడు, ఆదినారాయణ, పరంధామనాయుడు, మండల శాఖల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు జిల్లా నలుమూలల నుండి ఉపాధ్యాయులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

### కర్నూలు జిల్లా

### ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

ప్రభుత్వరంగాన్ని గాలికొదిలేసి కార్పొరేట్ రంగాన్ని ప్రోత్సహించ డం ప్రభుత్వం మానుకోవాలని యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి హెచ్చరించారు. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ యుటియఫ్ జిల్లా అధ్యక్షులు డి.రామశేషయ్య అధ్యక్షతన కలెక్టరేట్ ఎదుట 22వ తేదీన ధర్నా నిర్వహించారు. ధర్నాలో రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఎన్.నరసింహుడు పాల్గొన్నారు. యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి మాట్లాడుతూ ఇంటింటికీ ఇంటర్నెట్ అంటున్నారు కానీ, పాఠశాలల్లో కంప్యూటర్లకు దిక్కు లేదని, విద్యారంగాన్ని నీరుగారుస్తున్నారని మండిపడ్డారు. ఉపాధ్యాయులకు ఆరోగ్యకార్డుల సమస్యలు పరిష్కారం కాలేదని, డిఎస్‌సీ నియాకమం ఇంతవరకు జరపకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. ఎయిడెడ్ ఉపాధ్యాయుల వేతనాలు, పిఆర్‌సి అమలుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భాషా పండితులు, వ్యాయామ ఉపాధ్యాయులను అప్‌గ్రేడ్ చేయాలని, 398 ప్రత్యేక ఉపాధ్యాయులకు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలన్నారు. యుటియఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు పి.మాణిక్యంశెట్టి, ప్రధానకార్యదర్శి కె.సురేష్‌కుమార్, వై.మనోహర్, ఎన్.నాగమణి, సుధాకర్, జయరాజు, ప్రతాప్, ప్రసాద్ బాబు, సర్వేశ్వరరెడ్డి, సుబ్బరాయుడు, ఐజయ్య, ఎల్లప్ప, రామ్మోహన్, రవికుమార్, రఫిక్, రాజశేఖర్, వెంకటేశ్వరరెడ్డి, తిమ్మన్న, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# రౌండ్‌టేబుల్స్, సదస్సులు, సమావేశాలు

## విజయనగరం జిల్లా

### స్థానిక సమస్యల పరిష్కారానికై ఆందోళనలకు సిద్ధపడదాం - యుటియఫ్ జిల్లా శాఖ పిలుపు

జిల్లాలో పాఠశాలలు, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, సర్వే చేసిన అన్ని రకాల సమస్యల పరిష్కారానికి విస్తృతంగా జిల్లాలో 8 ప్రాంతాలలో ప్రాంతీయ సమావేశాలను నిర్వహించారు. ఈ ప్రాంతీయ సమావేశాలలో మండలాల నాయకత్వం తెలియజేసిన సమస్యలు, పిఆర్‌సి సమస్యలు, మేనేజ్‌మెంట్లవారీ సమస్యలను తెలుసుకుని డిపార్టుమెంట్లవారి వినతులు ఇచ్చి ప్రాతి నిధ్యాలు చేయటం జరిగింది. విజయనగరం, పార్వతీపురం మున్సిపల్ ఉపాధ్యాయుల పిఆర్‌సి అమలుకై ఆర్‌డి ఆశాజ్యోతి, జిల్లా కలెక్టర్లతో ప్రాతినిధ్యాలు, ధర్నా నోటీసులు ఇవ్వడంతో సమస్య పరిష్కారం అయ్యింది. పాఠశాలల సమస్యలు, ఎన్నికల డ్యూటీ సర్టిఫికేట్లు, టాయ్‌లెట్స్, హెచ్‌ఆర్‌ఏ సమస్యలపై జిల్లా కలెక్టర్‌తో ప్రాతినిధ్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా నాయకత్వాలు పాల్గొన్నారు.

## పశ్చిమగోదావరి జిల్లా

### సమస్యలను హక్కుగా అడగండి - రాము సూర్యారావు

పశ్చిమగోదావరి జిల్లాలోని ఆకివీడు, ఉండి మండలాల్లోని క్షేత్రస్థాయిలోని కాలేజీ అధ్యాపకులను మరియు హైస్కూల్స్ ప్రధానో పాధ్యాయులను, ఉపాధ్యాయులను కలిసి ఎమ్మెల్సీ సూర్యారావు కృతజ్ఞతలు తెల్పుతూ, వారి సమస్యలను అడిగి, ఆయన ఫోన్ నెంబరు యిస్తూ, మీ సమస్యలను పరిష్కరించమని "హక్కు"గా అడగమని కోరారు. నిరంతరం ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడేందుకు, కార్పొరేట్ విద్యావిధానాలకు వ్యతిరేకంగా పోరాడుతూ, శాసనమండలిలో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. నా తుదిశ్వాస వరకు పేద విద్యార్థుల అభ్యున్నతికి, పేద రోగులకు సేవలను కొనసాగిస్తానని తెల్పారు.

కాలేజీ అధ్యాపకులు మరియు హైస్కూల్స్ మరియు ఓరియంటేషన్ శిక్షణలో ఉన్న ప్రాథమిక పాఠశాలల్లోని ఉపాధ్యాయులు గత 20 సం॥లో గెలుపొందిన ఎమ్మెల్సీలు ఎవరూ మా దగ్గరికి వచ్చి క్షేత్రస్థాయిలో కనబడలేదని, ఇలాంటి ఉన్నత ఆదర్శాలు కలిగిన వ్యక్తిని ఎంపిక చేసిన "యుటియఫ్" సంఘాన్ని అభినందించారు. భవిష్యత్‌లో ఆయన చేసే పోరాటాలకు మా అందరి సహకారం ఉంటుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో పశ్చిమగోదావరి జిల్లా ప్రధానకార్యదర్శి షేక్ సాబ్జీ, ఆకివీడు, ఉండి మండలాల ఇన్‌చార్జి మరియు జిల్లా కార్యదర్శి ఎంఐ విజయకుమార్, ఆకివీడు మండల సీనియర్ కార్యకర్త మేడిది జోబాబు, అధ్యక్ష,ప్రధానకార్యదర్శులు ఎ.రామశేషుబాబు, ఎం.రాం బాబు, కె.పాండురంగారావు, బిఎన్‌వి సత్యనారాయణ, ఎం.వెంకట స్వామి, టి.వెంకటేశ్వరరావు, కె.యోహాను, ఎస్.రవికుమార్ మరియు ఉండి మండల సీనియర్ నాయకులు యు.కృష్ణంరాజు, కోలమూరు సూర్యనారాయణరాజు, విశ్వనాథరాజు, అధ్యక్ష ప్రధానకార్యదర్శులు పి.డేవిడ్‌రాజు, కెసిహెచ్ సాయిరామ్ (రాష్ట్ర కౌన్సిలర్), జెవివి జిల్లా అధ్యక్షులు చింతపల్లి శ్రీనివాస్, ట్రెజరర్ పెన్మెత్స సత్యనారాయణ రాజు, కె.శ్రీధర్ గోపాలరాజు పాల్గొన్నారు.

## చిత్తూరు జిల్లా

### పీలేరులో రౌండ్‌టేబుల్ సమావేశం



ప్రస్తుత విద్యారంగ పరిస్థితిపై 'విద్యావికాస వేదిక' రౌండ్‌టేబుల్ సమావేశం పీలేరులో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ వై.శ్రీనివాసులురెడ్డితోపాటు ఎల్‌ఐసి, రెవెన్యూ, డిగ్రీ, జూనియర్ కాలేజీల సంఘాల నాయకులు పాల్గొన్నారు. సంధాన కర్తగా యుటియఫ్ జిల్లా కార్యదర్శి జి.రాధాకృష్ణ వ్యవహరించారు.

ఎమ్మెల్సీ శ్రీనివాసులురెడ్డి చర్చను ప్రారంభిస్తూ రాష్ట్రంలో కార్పొరేటీకరణ వేగాన్ని అడ్డుకోవలసిన సమయం ఆసన్నమైందన్నారు. గత విద్యా సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం నమోదు 25వేలు తగ్గిందని అన్నారు. ప్రభుత్వ విద్యారంగంలో చాలా పోస్టులు ఖాళీగా ఉన్నందున విద్యారంగం బలహీనపడిందన్నారు. 20లక్షల మంది నిరుద్యోగులలో 8% మందికి మాత్రమే ఉద్యోగ అవకాశాలు వస్తున్నాయని అన్నారు.

రెవెన్యూ ఉద్యోగ సంఘ నాయకులు రామమోహన్ మాట్లాడుతూ పాఠశాల విద్యలో క్రొత్తక్రొత్త పేర్లతో కోర్సులను ప్రారంభించి కార్పొరేట్ సంస్థలు తల్లిదండ్రులను, విద్యార్థులను మోసం చేస్తున్నారని అన్నారు.

వి.చంద్రారెడ్డి పెన్షనర్ల సంఘ అధ్యక్షులు చర్చను కొనసాగిస్తూ ఇకనైన విద్యావేత్తలు, ఉపాధ్యాయులు, మేధావులు మేల్కొని విద్యా వికాస ఉద్యమానికి శ్రీకారం చుట్టకపోతే తీవ్రంగా నష్టపోతామని అన్నారు. నాగసురేష్ జూనియర్ కాలేజీ లెక్చరర్ల, జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ గెస్ట్ లెక్చరర్స్‌తో కాలేజీ విద్య పతనం అవుతూ ఉంద న్నారు. ఉపాధి అవకాశాలు పెరిగే కోర్సులను ప్రవేశ పెడితే విద్య ప్రాధాన్యత పెరుగు తుందని అన్నారు.

వెంకటరమణారెడ్డి డిగ్రీ కాలేజీ సంఘ అధ్యక్షులు మాట్లాడుతూ స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సులను ప్రవేశపెట్టి యువతను ఆదు కోవాలన్నారు.

యుటియఫ్ జిల్లా కార్యదర్శులు జి.రాధాకృష్ణ, కె.సదాశిరెడ్డి చర్చ ముగింపులో పాల్గొని ప్రసంగించారు. తల్లిదండ్రుల విశ్వాసం చూరగొనేలా బడులు తీర్చిదిద్దబడాలని అందుకు ఉపాధ్యాయులు పునరంకితం కావాలన్నారు. ఈ చర్చా వేదికలో ఎల్‌ఐసి నాయకులు కోటేశ్వరరావు, పంచాయితీ వర్కర్ల జిల్లా ప్రధానకార్యదర్శి వెంకట్రామయ్య, సిఐటియు నాయకులు గంగురాజు, బ్యాంకర్ల యూనియన్ నాయకులు భాస్కర్‌రెడ్డి, సుబ్బరాజు, పోతయ్య, యర్రప్ప, అనేకమంది ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు 100మందిపైగా పాల్గొన్నారు.

**గుంటూరు జిల్లా**

## విద్యారంగంలో కార్పొరేటీకరణను నివారించాలి

'విద్యావికాస వేదిక' ఆధ్వర్యంలో బ్రాడీపేటలోని నవోదయ విద్యా సంస్థలలో విద్యావికాస కన్వీనర్ జి.ప్రభుదాసు అధ్యక్షతన రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రస్తుతం విద్యారంగం ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై చర్చించడం జరిగింది. విద్యారంగ వికాసానికి ఈ వేదిక కృషి చేస్తుందని, మేధావులు, విద్యారంగ శ్రేయోభిలాషులు, దాతల సహకారంతో విద్యాభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని ప్రభుదాసు అన్నారు.

మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ విద్యావికాస లక్ష్యాలను వివరించారు. వాటిలో ప్రధానమైనవి కార్పొరేటీకరణను నివారించడం, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేయడం అన్నారు. బాగా పనిచేస్తున్న పాఠశాలలను గుర్తించి, ఆ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులను అభినందించడం, విద్యారంగంలో వస్తున్న నూతన పోకడలను సదస్సుల ద్వారా, రౌండ్‌టేబుల్స్ ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించడం అవసరం అన్నారు.

ఈ కార్యక్రమంలో కన్నా విద్యాసంస్థల ప్రిన్సిపల్ కన్నా మాష్టారు, డైట్ లెక్చరర్ ఏ.కిరణ్‌కుమార్, ఆక్టా నాయకులు కైలాస్‌నాథ్, జిల్లా ప్రధానోపాధ్యాయులు ఎం.ఏడుకొండలు, లెక్చరర్స్ డా॥పి.మల్లేశ్వర్, ఎల్.వేణుగోపాల్, బి.నరేంద్రనాథ్, ఎండి వినాయ తుల్లా, వి.శ్రీనివాస రావు (ఏపిఆర్ఎస్), జె.విజయానంద్ (ఏపిటిఎఫ్), వి.రమణయ్య, బి.ధర్మారెడ్డి, పోతుగంటి వెంకటరత్నం (ఆప్టా), ఎస్. వెంకటేశ్వర్లు (యుటియఫ్) తదితరులు పాల్గొన్నారు.

**కడప జిల్లా**

## ప్రభుత్వ నిర్ణయాలతో అయోమయం

**- జిల్లా కార్యవర్గం**

ప్రభుత్వం విద్యా సంవత్సరం మధ్యలో తీసుకొనే నిర్ణయాలతో అందరిలో అయోమయం నెలకొందని యుటియఫ్ జిల్లా అధ్యక్షుడు ఓబులరెడ్డి అన్నారు. నగరంలోని యుటియఫ్ కార్యాలయంలో జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిఓ 53ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

జిల్లా ప్రధానకార్యదర్శి లక్ష్మీరాజ మాట్లాడుతూ ప్రభుత్వం జిఓ 53 ద్వారా తెలుగు మాధ్యమ పాఠశాలలను ఆంగ్లమాధ్యమంగా మార్చుతూ తెలుగు బడులను నిర్లక్ష్యం చేయడమేనన్నారు. తెలుగు మాధ్యమంలో 69% మంది విద్యార్థులు ఆంగ్ల మాధ్యమలో 31% విద్యార్థులు చదువుతున్నారని గుర్తు చేశారు. ఎక్కువ సంఖ్య ఉన్న తెలుగు మాధ్యమ పిల్లలను రెండు కిలోమీటర్ల దూరం పంపి బడికి దూరం చేయడమేంటని ప్రశ్నించారు. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించనందుకు నిరసనగా ఆగస్ట్ 20న జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

జిల్లా గౌరవాధ్యక్షులు బీరం సుబ్బారెడ్డి మాట్లాడుతూ వెబ్ కౌన్సిలింగ్ ద్వారా బదిలీలు జరపాలన్నారు. పురపాలక పాఠశాలల్లో మంత్రి నారాయణ సంస్కరణలు ఆపాలని డిమాండ్ చేశారు. సమావేశంలో రాష్ట్ర కౌన్సిలర్లు పి.చంద్రశేఖర్, ఎం.నాగేశ్వరగౌడ్, జిల్లా కార్యదర్శి లోకేశ్వరరెడ్డి, ఎస్.హరిప్రసాద్, శ్రీనివాసులు, నాగార్జునరెడ్డి, ప్రేమ్ కుమార్, మహేష్‌బాబు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

**గుంటూరు జిల్లా**

# త్యాగాల వల్లే ఉద్యమాల అభివృద్ధి

### యుటియఫ్ సీనియర్ నాయకులు వి.విశ్వనాథం

కార్యకర్తలు, నాయకులు త్యాగాలవల్లే ఏ ఉద్యమాలైనా అభివృద్ధి చెందుతాయని యుటియఫ్ గుంటూరు జిల్లా ఉద్యమ నిర్మాతల్లో ఒకరైన వి.విశ్వనాథం అన్నారు. కార్యాలయంలో అమరజీవి ఎం.రాయన్న చిత్రపటం ఆవిష్కరణ సభ జిల్లా అధ్యక్షులు కె.నాగ మల్లేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సభలో వి.విశ్వనాథం మాట్లాడుతూ బ్రతకలేని బడిపంతులను బతుకు నేర్పే బడిపంతులుగా తీర్చిదిద్దటంలో ప్రముఖపాత్ర రాయన్న వహించారని తెలిపారు. కుటుంబ సంక్షేమం కంటే సమాజ సంక్షేమం కోసం నిరంతరం కృషి చేశారని తెలిపారు.

యుటియఫ్ పూర్వ రాష్ట్ర అధ్యక్షులు కె.జోజయ్య మాట్లాడుతూ ఉద్యమాల ద్వారానే ఉపాధ్యాయులకు ఎన్నో సౌకర్యాలను సాధించు కున్నామని తెలిపారు. నేటి ఉపాధ్యాయులు మరింత సమరశీలంగా పోరాటాన్ని చేయడం ద్వారానే హక్కులను నిలుపుకోగలమని తెలిపారు.

యుటియఫ్ సీనియర్ నాయకులు వైఎల్ నారాయణ మాట్లాడుతూ రాయన్న జీవితం నేటి తరానికి ఆదర్శం అని తెలిపారు. మొదటి యుటియఫ్ జిల్లా అడ్‌హాక్ కన్వీనర్ జికె రామారావు మాట్లాడుతూ తల్లిదండ్రులతో కలిసిపోవడం ద్వారా మన ఉద్యమానికి మరింతబలం చేకూరుతుందని తెలిపారు. యుటియఫ్ సీనియర్ నాయకులు కె.కేశవరెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు అధ్యయనం పెంచుకోవాలని కోరారు.

ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు మాట్లాడుతూ యుటియఫ్ మొదటి తరం నాయకులు చేసిన త్యాగఫలితంగా నేటి ఉద్యమం ఈ స్థాయిలో ఉందని, ఈనాటి తరం త్యాగాల ద్వారానే భవిష్యత్ ఉద్యమం ఆధారపడి వుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎస్.వెంకటేశ్వర్లు, యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి ఎం.హనుమంతరావు, కోశాధికారి పి.ప్రేమ్‌కుమార్, కెఎస్‌వి దుర్గా రావు, జి.ప్రభుదాసు, ఎం.డి.గౌస్, ఎస్.కుమార్‌రాజా, కె.విజయ భాస్కర్, కె.కళాధర్, కె.శ్రీనివాసరెడ్డి, సిహెచ్. పద్మావతి, ఏ.ఆదిలక్ష్మి, సీనియర్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నగరపాలక సంస్థలో నూతన పిఆర్‌సిని అమలు చేయాలి

పిఆర్‌సిని అమలు చేయాలని కోరుతూ యుటియఫ్ ఆధ్వర్యంలో నగరపాలక సంస్థ ఎదుట ఉపాధ్యాయులు ఆగస్ట్ 20న నిరసన వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధిలోని పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు నూతన పిఆర్‌సిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. పిఆర్‌సిని అమలు చేయడంలో అధికారులు, సిబ్బంది ఒక క్రమపద్ధతిని పాటించడం లేదన్నారు. ఈ విషయంలో కమీషనర్ జోక్యం చేసుకొని తక్షణమే పిఆర్‌సిని అమలు చేయాలని కోరారు. అనంతరం సి-సెక్షన్ సూపరింటెండెంట్ మధు సూదనరావుకి వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా అధ్యక్షులు కె.నాగమల్లేశ్వరరావు, ప్రధానకార్యదర్శి ఎం.హను మంతరావు, కోశాధికారి పి.ప్రేమ్‌కుమార్, విద్యా వికాస వేదిక కన్వీనర్ జి.ప్రభుదాసు, యుటియఫ్ నగర గౌరవాధ్యక్షులు సిహెచ్.వీరబ్రహ్మం, ఉపాధ్యాయులు అనంతలక్ష్మి, జనరల్ సెక్రటరీ జగదీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎస్‌సి ఫలితాల అభినందన సభలు

## తూర్పుగోదావరి జిల్లా

**అమలాపురం :** ఆగస్ట్ 10న జిల్లా ప్రజాపరిషత్ బాలురు ఉన్నత పాఠశాల నందు అమలాపురం ఎడ్యుకేషన్ డివిజన్‌లో 100% ఫలితాలు సాధించిన ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులను సత్కరించడానికి ఎస్.ఎస్.సి ఫలితాల అభినందన సభ జరిగింది. ఈ సమావేశానికి యు.టి.ఎఫ్. జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఎన్. విశ్వనాధ్ అధ్యక్షత వహించారు. ఉభయగోదావరి జిల్లాల టీచర్ యంఎల్‌సి రాముసూర్యా రావు ముఖ్య అతిధిగా హాజరైనారు. ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రధానోపాధ్యాయులను, సహోపాధ్యాయులను అభినందించారు. యు.టి. ఎఫ్. రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు బదిలీల వెబ్ కౌన్సిలింగ్, రాష్ట్రంలో జరుగుతున్న ప్రాతినిధ్యాలను తెలియజేశారు. యు.టి.ఎఫ్. తూ॥గో॥జిల్లా ప్రధానకార్యదర్శి టి. కామేశ్వరరావు, జిల్లా కార్యదర్శులు బేతినీడి శ్రీనివాసరావు, ఎస్. జ్యోతిబసు, ఎమ్. వెంకటేశ్వరరావు, పెంకే వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు కె. సత్యనారాయణ, మండల విద్యాశాఖాధికారులు, గెజిటెడ్ ప్రధానోపాధ్యా యులు తదితరులు పాల్గొన్నారు. డివిజన్‌లో 82 ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులకు సత్కారం చేయడం జరిగింది. 500 మంది పైగా ఉపాధ్యాయులు హాజరైనారు. దివంగత కుచ్చర్లపాటి సూర్యనారాయణరాజు అల్లుడుగారు ఈ కార్యక్రమానికి 30వేలు స్పాన్సర్ చేసారు.

**రామచంద్రపురం :** ది. 18-8-2015వ తేది సాయంత్రం 6 గం॥లకు డా॥ చెలికాని రామారావు హాలు నందు రామచంద్రపురం ఎడ్యుకేషన్ డివిజన్‌లో 100% ఫలితాలు సాధించిన ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులను సత్కరించే నిమిత్తం ఎస్.ఎస్.సి. ఫలితాల అభినందన సభ జరిగింది. ఈ సమావేశానికి రామచంద్రపురం మండలశాఖ అధ్యక్షులు పంపన వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఉభయ గోదావరి జిల్లాల టీచర్ ఎమ్.ఎల్.సి. రాముసూర్యారావు ముఖ్య అతిధిగా హాజరైనారు. ఆర్.ఎస్.ఆర్. తన ప్రసంగంలో గుణాత్మకమైన ఫలితాలు సాధించడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. యు.టి.ఎఫ్. రాష్ట్ర కార్యదర్శి కె.ఎస్.ఎస్. ప్రసాద్, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి.వి. రాఘవులు, టి. కామేశ్వరరావు, జిల్లా గౌరవాధ్యక్షులు జి. ప్రభాకరవర్మ, జిల్లా కార్యదర్శులు ఎమ్.ఆర్.సి. మోహన్, పెంకే వెంకటేశ్వరరావు, చలపతి, చక్రవర్తి, ఎమ్. విజయగౌరి, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు డా॥ చెలికాని స్టాలిన్, డిప్యూటి ఇ.ఒ. ఆర్.ఎస్. గంగాభవాని తదితరులు పాల్గొన్నారు. డివిజన్‌లోని 43 ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులకు సత్కారం చేయడం జరిగింది.

**కాకినాడ :** ది. 23-8-2015వ తేది సాయంత్రం 4 గంటలకు కాకినాడ యు.టి.ఎఫ్. హోమ్ నందు కాకినాడ ఎడ్యుకేషన్ డివిజన్‌లో 100% ఫలితాలు సాధించిన ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులను సత్కరించే నిమిత్తం ఎస్.ఎస్.సి. ఫలితాల అభినందన సభ జరిగింది. ఈ సమావేశానికి జిల్లా గౌరవాధ్యక్షులు జి. ప్రభాకరవర్మ అధ్యక్షత వహించారు. కాకినాడ డిప్యూటీ ఇ.ఒ. శ్రీమతి బి. వెంకట నర్సమ్మ హాజరై ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రధానోపాధ్యాయులను అభినందించారు. జిల్లా కార్యదర్శులు జోగా అప్పారావు, చక్రవర్తి, సోనీ, కుటుంబ సంక్షేమ పథకం ప్రధాన కార్యదర్శి, సి.హెచ్.వి. రమణలు పాల్గొన్నారు. డివిజన్‌లోని 22 ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులకు సత్కారం చేయడం జరిగింది.

## కృష్ణా జిల్లా

### విజయవాడ నగరం - ఉపాధ్యాయుల కృషి మరువలేనిది

విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల కృషి మరువలేనిదని పలువురు వక్తలు అన్నారు. నగరంలోని మాంటిస్సోరి కళాశాల ఆడిటోరియంలో యుటియఫ్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా యుటియఫ్ నగరశాఖ ఆధ్వర్యంలో టెన్త్‌లో ఉత్తమ ప్రతిభ కనపరచిన విద్యార్థులకు, అధ్యాపకులకు చెన్నుపాటి పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం ఆగస్ట్ 9న జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే గద్దె రామమోహనరావు మాట్లాడుతూ విద్యా సంస్థల్లో చదువుకునే విద్యార్థులకు ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని తెలిపారు. యుటియఫ్ ఉపాధ్యాయ సంఘం విద్యార్థులను ప్రోత్సహించేందుకు టెన్త్‌లో ఉత్తమ ప్రతిభ కనపరచిన విద్యార్థులు, అధ్యాపకులకు అవార్డులు అందజేయడం అభినందనీయమని పేర్కొన్నారు. యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 500 మంది ఉపాధ్యాయుల్లో 350మంది నూరుశాతం ఫలితాలు సాధించడం అభినందనీయమని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ నగరంలో ఉపాధ్యాయులు పోటీపడి మంచి ఫలితాల సాధనకు కృషి చేయడం సంతోషించదగిన విషయమని తెలిపారు. ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆర్థికంగా సామాజికంగా వెనుకబడిన విద్యార్థులు మంచి ఫలితాలు సాధించేందుకు కృషి చేసిన ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా 2015 మార్చిలో జరిగిన పదో తరగతి పరీక్షల్లో నగరంలోని మున్సిపల్, ఉన్నత, జిల్లా పరిషత్ పాఠశాలల్లో నూరు శాతం ఫలితాలు సాధించిన ప్రధానోపాధ్యాయులకు ఘన సత్కారం నిర్వహించారు. అలాగే పదికి పది గ్రేడ్ పాయింట్లు సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. మంచి మార్కులు సాధించే విధంగా కృషి చేసిన 358మంది ఉపాధ్యాయులకు చెన్నుపాటి పురస్కారాలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి పాలకొల్లు శ్రీనివాసరావు అధ్యక్షత వహించగా, టి.శివశంకర్, శ్రీనివాసరావు, అబ్దుల్‌హక్, కె.శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి ఐ.కొర్నియేలు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌పి మనోహర్‌కుమార్, కెపి ఉమా మహేశ్వరరావు పాల్గొన్నారు.

### గమనిక

పేపర్, ప్రింటింగ్ ఖర్చులు పెరగడం, మరింత సమాచారం అందించడం కొరకు పత్రిక పేజీలు పెంచవలసి రావడంతో **ఐక్య ఉపాధ్యాయ మాస పత్రిక** రేట్లు పెంచాలని రాష్ట్ర కార్యవర్గం తీర్మానించింది. సెప్టెంబర్ 2015 సంచిక నుండి కొత్త రేట్లు అమలులోకి వస్తాయి. పాఠకులు గమనించగలరు.

**దశాబ్ది రూ. 1250/-, అర్థ దశాబ్ది రూ. 650/-**

**వార్షిక రూ. 150/-, విడి ప్రతి రూ. 15/-**

# ప్రశ్నోత్తరాలు



*నిర్వహణ : టిఎస్ఎల్ఎన్ మల్లేశ్వరరావు,*
ఐక్య ఉపాధ్యాయ సంపాదకవర్గ సభ్యులు
**mail : ikyopadhyaya1975@gmail.com**

ప్రశ్న : **ఒక ఉపాధ్యాయుడు 82 రోజులు సస్పెండ్ కాబడి యున్నారు. తదుపరి సస్పెన్షన్‌ని ఎత్తివేస్తూ క్యుములేటివ్ ఎఫెక్ట్ లేకుండా ఇంక్రిమెంట్లు నిలుపుదలచేస్తూ ఉత్తర్వులు యిచ్చారు. దీని అర్థం వివరించగలరు. సస్పెన్షన్ కాలానికి అర్హతగల సెలవు మంజూరు చేస్తూ ఉత్తర్వులు యిచ్చారు. అర్హతగల సెలవు అంటే ఏ సెలవు మంజూరు చేయాలి?**

**- పి.జనార్ధన్‌రెడ్డి,** చిత్తూరు జిల్లా

**జవాబు :** క్యుములేటివ్ ఎఫెక్ట్ లేకుండా ఇంక్రిమెంట్ నిలుపుదల చేసినప్పుడు ఆ ఒక్క సంవత్సరం మాత్రమే ఆర్థిక ప్రయోజనం వర్తించదు. తదుపరి సంవత్సరం ఆ ఇంక్రిమెంట్ కూడా కలిపి మంజూరు చేస్తారు. ఆంధ్ర ప్రదేశ్ సెలవు నిబంధనలు 1933 ప్రకారం అర్హతగలవు. సెలవు అంటే అర్ధజీతపు సెలవు, సంపాదిత సెలవు, జీత నష్టపుసెలవు.

ప్రశ్న : **ఎస్ఏ తెలుగుగా పదోన్నతి పొందటానికి కావలసిన అర్హతలు ఏమిటి? మూడవ మెథడాలజీగా తెలుగుచేస్తే ప్రమోషన్‌కి అర్హత ఉంటుందా?**

**- ఎస్.వీరరాఘవరెడ్డి,** పాలమూరు, తూ॥గో॥

**జవాబు :** జిఓ నం.15,16, తేది.07.02.2015 ప్రకారం డిగ్రీలో మెయిన్‌గా గాని లేదా మూడు ఆప్షనల్ సబ్జెక్ట్‌లలో ఒక సబ్జెక్ట్‌గా గాని తెలుగు ఉండాలి లేదా ఓరియంటల్ డిగ్రీ లేదా తత్సామాన అర్హతలు కలిగి ఉండాలి. బిఇడిలో తెలుగు మెథడాలజీ లేదా పండిట్ ట్రైనింగ్ తత్సామాన అర్హతలు కలిగి ఉండాలి. జిఓ 28,29, తేదీ. 02.07.2015 ప్రకారం పిజి అర్హతతో భాషా పండితులుగా నియమించ బడిన వారు కూడా ఎస్ఏ తెలుగుకు అర్హులు. ఉంటుంది.

ప్రశ్న : **ఇంటర్ మీడియట్‌లో సెకండ్‌లాంగ్వేజ్‌గా తెలుగు చదివిన నేను డిపార్ట్‌మెంట్ పరీక్షలలో తెలుగు పేపర్ వ్రాయాలా?** **- కె.రాణి,** తోటగూడెం

**జవాబు :** అవసరం లేదు.

ప్రశ్న : **మా గ్రామ పంచాయితీని నెల్లూరు మున్సిపాలిటీలో విలీనం చేశారు. నేను సిసిఏ పొందాలంటే ప్రత్యేకంగా గెజిట్ నోటిఫికేషన్ రావాలా?**

**- పి.మారుతీరామ్,** నెల్లూరు జిల్లా

**జవాబు :** అవసరం లేదు. విలీన ఉత్తర్వుల ద్వారా సిసిఏ పొంద వచ్చు.

ప్రశ్న : **ఒక ఉపాధ్యాయుడు తేది.17.10.2002 డిఎస్‌సి ద్వారా నేరుగా స్కూల్ అసిస్టెంట్‌గా నియామకం పొందారు. మరొక ఉపాధ్యాయుడు సెకండరీగ్రేడ్ నుండి పదోన్నతి పొంది 01.11.2002న స్కూల్ అసిస్టెంట్‌గా చేరారు. ఇందులో ఎవరు సీనియర్?**

**- పి.మునిచంద్రనాయుడు,** చంద్రగిరి(మం), చిత్తూరు

**జవాబు :** 17.10.2002 స్కూల్ అసిస్టెంట్‌గా చేరిన ఉపాధ్యాయుడు సీనియర్ అవుతారు.

ప్రశ్న : **నేను స్కూల్ అసిస్టెంట్ హిందీగా పనిచేస్తున్నాను. డిగ్రీ, పండిట్ ట్రైనింగ్ కలిగివున్నాను. డిపార్ట్‌మెంట్ టెస్ట్ పాస్ అయ్యాను. హెచ్ఎం పదోన్నతికి 10+2+3 ప్యాట్రన్ అవసరమా? ఇంటర్ అర్హతలేదు.**

**- ఏవిఆర్ సుబ్రహ్మణ్యం,** పాలకొల్లు

**జవాబు :** మీరు ఫార్మల్ డిగ్రీ కలిగి ఉన్నందున ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎడ్యుకేషన్ సర్వీస్‌రూల్స్ జిఓ 30, తేది.23.06.2010 ప్రకారం మీరు హెచ్ఎం పదోన్నతికి అర్హులే. ఫార్మల్ డిగ్రీ లేనివారి విషయంలోనే 10+2+3 ప్యాట్రన్ అవసరం.

ప్రశ్న : **నూతన పెన్షన్ పథకం అమలు అయ్యే ఉపాధ్యాయులకు పదవీ విరమణ అనంతరము ఎటువంటి ప్రయోజనాలు వర్తిస్తాయి? గ్రాట్యుటీ ఉంటుందా?**

**- ఎస్.కె.ఏ.కె. జిలాని,** ప్రకాశం జిల్లా

**జవాబు :** నూతన పెన్షన్ పథకం వర్తించే ఉపాధ్యాయులకు గ్రాట్యుటీ అవకాశం లేదు. ఉద్యోగ విరమణ సందర్భం లో సిపిఎస్‌లో ఉన్న సొమ్ము మొత్తంలో 60% చెల్లిస్తారు. 40% వివిధ పథకాలలో పెట్టుబడిగా పెడతారు.

ప్రశ్న : **నా భార్య డిఎస్‌సి-2008 ద్వారా ఎంపిక కాబడి హామీ ప్రతాల ద్వారా 2012 జనవరి 21న అప్రెంటీస్‌గా చేరి 21.01.2014 జనవరిలో రెగ్యులర్ స్కేల్ పొందారు. 2015 పిఆర్‌సిలో 2012 డిఎస్‌సి వారికన్నా తక్కువ వేతనం పొందుచున్నారు. దానిపై వివరణ యివ్వగలరు.**

**- పి.మహేష్,** పోలవరం

**జవాబు :** దీనిపై ఆగస్టు పత్రికలో వివరించడం జరిగింది. పరిశీలించగలరు.

ప్రశ్న : **రూ.398/-ల వేతనంపై నియమితులైన ఉపాధ్యాయుల నోషనల్ ఇంక్రిమెంట్లు ప్రస్తుత పరిస్థితి వివరించగలరు.**

**- కె.శ్రీమన్నారాయణ,** ఆచంట

**జవాబు :** ఈ సమస్యను జెఏసి అజెండాలో చేర్పించి ముఖ్య మంత్రి దృష్టికి తీసుకువెళ్ళటం జరిగింది. సమస్యలపై వేసిన కమిటీ ఒకసారి మాత్రమే సమావేశం అయింది. ఈ సమస్యలపై ఉద్యమం చేసి పరిష్కారం చేసుకో వలసిన అవసరం వుంది.

ప్రశ్న : **ఎస్సీ, ఎస్టీ అన్‌ట్రైన్డ్ ఉపాధ్యాయులకు అన్‌ట్రైన్డ్ సర్వీస్‌కు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇచ్చారు. కాని ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీంకు ఆ సర్వీస్ లెక్కించుటలేదు. దీనిపై వివరణ ఇవ్వలగలరు.** **- ఎన్.సీతారాం,** మెయిల్

**జవాబు :** అన్‌ట్రైన్డ్ సర్వీస్‌ను ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్‌కు కలపమని యుటియఫ్ తరపున ప్రభుత్వానికి ప్రాతి నిధ్యం చేయటం జరిగింది.

## పాఠకులకు గమనిక

ఇ-మెయిల్ **(ikyopadhyaya1975@gmail.com)** లేదా లేఖల ద్వారా ప్రశ్నలు పంపేవారు వారి పేరు, గ్రామం, జిల్లా పేరు, ఫోన్ నంబరు, ఐక్య ఉపాధ్యాయ చందానంబరు తప్పనిసరిగా వ్రాయాలి. ప్రశ్నలు సూటిగా, స్పష్టంగా ఉండాలి. జిఓ / మెమో కాపీలు కావలసిన వారు సంబంధిత జిల్లాలలో యుటియఫ్ కార్యాలయాలను లేదా బాధ్యులను సంప్రదించాలి. పత్రికా కార్యాలయం నుండి జిఓ / మెమో కాపీలు పంపుటకు వీలుకాదు.

# యుటియఫ్ ఆవిర్భావ దినోత్సవాలు

## శ్రీకాకుళం జిల్లా



యుటియఫ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా యుటియఫ్ కార్యాల యంలో యుటియఫ్ పతాకాన్ని రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ ఆవిష్కరించి ఉపాధ్యాయులను ఉద్దేశించి ప్రసంగించారు.

నవ్యాంధ్రప్రదేశ్‌లో అగ్ర గామి సంఘంగా ఉంటూ ఐక్య ఉద్యమాలలో చురుకైన పాత్ర పోషిస్తూ ఫ్యాప్టోలో కో-చైర్మన్ మరియు జెఏసిలో సెక్రటరీ జనరల్ బాధ్యతలు నిర్వహిస్తూ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల, పెన్షనర్ల హక్కుల సాధనకు యుటియఫ్ కృషి చేస్తుందన్నారు. విద్య కార్పొరేటీకరణ, కాషాయీకరణకు వ్యతిరేకంగా ఉపాధ్యాయుల్ని చైతన్యపరచడం, ప్రజలతో కలిసి ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవడమే నేడు మన ప్రధాన కర్తవ్యం అన్నారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి చౌదరి రవీంద్ర, జిల్లా సహాధ్యక్షులు ఎస్.కిషోర్‌కుమార్, కోశాధికారి పొందూరు అప్పారావుతో పాటు పలువురు నాయకులు హెచ్.అన్నాజీరావు, కెవిడి ప్రసాద్, తిరుపతిరావు, పి.ధర్మారావు, ఎం.గోవిందరావు, పి.శ్యామల రావు, తవిటి బాబు, శరత్, కె.ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

**అమదాలవలస :** ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని యుటియఫ్ రాష్ట్ర కౌన్సిలర్ బొడ్డేపల్లి జనార్ధనరావు డిమాండ్ చేశారు. యుటియఫ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక లక్ష్మీనగర్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఆగస్ట్ 10న యుటియఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల ఇన్‌చార్జ్ హెచ్‌ఎం బగాది తేజేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రైవేట్ పాఠశాలలను ప్రోత్సహిస్తోందని, అటువంటి విధానాలను విడనాడాలని కోరారు. ఆదర్శ పాఠశాలలు ఏర్పాటు హర్షనీయమని, అందుకోసం గ్రామాల్లో ఉన్న పాఠశాలలను ఎత్తివేయడం సమంజసం కాదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో యుటియఫ్ పట్టణశాఖ అధ్యక్ష, కార్యదర్శులు గున్ను సత్యనారాయణ, మెండ శ్యామలరావు, బివి రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

**పిల్లలవలస :** యుటియఫ్ ఆవిర్భావ దినోత్సవం జెడ్‌పిహెచ్ స్కూల్ పిల్లలవలసలో ఘనంగా జరిగింది. యుటియఫ్ జిల్లా అకడమిక్ సెల్ సభ్యులు నర్సింహామూర్తి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో హెచ్‌ఎం కృష్ణకుమారి యుటియఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు. యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ ప్రసంగిస్తూ ప్రభుత్వ విద్యారంగ రక్షణ కోసం అందరం కృషిచేయాలన్నారు. విద్యార్థులు పావని, శ్రావణి, నీలమణిలు యుటియఫ్ పతాక గేయాన్ని, దేశభక్తి గేయాన్ని ఆలపించారు. కార్యక్రమంలో హైస్కూల్‌శాఖ కార్యదర్శి పి.లక్ష్మణరావు, యుటియఫ్ నాయకులు డి.పెంటయ్య, ఎన్.రవిబాబు, బి.లావణ్య, హైస్కూల్ సిబ్బంది శ్రీనివాసదేవరావు, అప్పల నర్సింహులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విజయనగరం జిల్లా

ఆగస్ట్ 10న యుటియఫ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పాత తాలూకా కేంద్రాలలో బొబ్బిలి, పార్వతీపురం, మక్కువ, సాలూరు, గరివిడి, ఎస్.కోట, కొత్తవలస, సీతానగరం జెండావిష్కరణలు జరిగాయి. అనంతరం జరిగిన సమావేశాలలో రాష్ట్ర సహాధ్యక్షులు కె.విజయగౌరి, జిల్లా గౌరవాధ్యక్షులు శివవర్మ, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.మురళి, కె.శేషగిరిలతోపాటు జిల్లా సహాధ్యక్షులు జి.వెంకటరావు, జి.నిర్మల, జిల్లా కార్యదర్శులు ఎం.కృష్ణా రావు, ఎన్.శ్రీరాములు, టి.రమేష్, ఎ.సత్యశ్రీనివాస్, పి.శ్రీనివాస్, ఎం.అప్పలనాయుడు, కె.శ్రీనివాస్, వై.స్వామినాయుడు, జి.వి.నాయుడు, పి.మధుసూదనరావు, రమేష్‌పట్నాయక్, పి.లక్ష్మణరావు, వి.ప్రసన్న కుమార్ తదితరులు పాల్గొన్నారు. చారిత్రక అవసరంగా ఏర్పడిన ఐక్యఉపాధ్యాయ సంఘం సైద్ధాంతికంగా ఎదిగిందని, సంఘం లక్ష్యాలను అమలు చేసే విధంగా కార్యక్రమాలను రూపొందించుకొని ప్రజలను చైతన్యపరచాలన్నారు. విద్యారంగపరిరక్షణలో ఈ యేడాది ప్రధాన కర్తవ్యంగా ముందుకెళ్లాలని నాయకులు పిలుపునిచ్చారు.

## తూర్పుగోదావరి జిల్లా

ఆగస్టు-10 యు.టి.ఎఫ్. 42వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల / పట్టణ శాఖల్లో పతాకావిష్కరణలు, ప్రత్యేక కార్యక్రమాలు జరిగాయి.

**అమలాపురం :** ఎంప్లాయీస్ హోమ్ వద్ద జరిగిన పతాకావిష్కరణ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు ఐ. వెంకటేశ్వరరావు యు.టి.ఎఫ్. పతాకాన్ని ఎగురవేశారు. జిల్లా కార్యదర్శి ఎమ్. వెంకటేశ్వరరావు, తదితరులు 60 మంది హాజరైనారు. సాయంత్రం మానసిక వికలాంగుల పాఠశాలలో పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని మండలశాఖ చేసింది. అమలాపురం పట్టణ శాఖ కామాక్షి పీఠంలోని అనాథ పిల్లలకు ఒకరోజు భోజన వసతిని కల్పించింది.

**అంబాజీపేట :** మం.ప్ర.ప. ప్రాథమిక పాఠశాల, అంబాజీపేట నందు జరిగిన కార్యక్రమంలో అంబాజీపేట గౌరవాధ్యక్షులు బి. లక్ష్మీపతి యు.టి.ఎఫ్. పతాకాన్ని ఎగురవేశారు. యు.టి.ఎఫ్. జిల్లా ప్రధానకార్యదర్శి టి. కామేశ్వరరావు మండలశాఖ సభ్యులు జి.వి. రమణ, పితాని శ్రీనివాసరావు, పి. నారాయణమూర్తి, లోకేష్‌లు పాల్గొన్నారు. సాయంత్రం అనాథ ఆశ్రమంలో పండ్ల పంపిణీ చేసారు.

